భారత

ప్రదేశ

మహాపురుషుం

డల

మహాత్ముని

పదకమలముల

కీర్తితము.

నాటకమునందలి పాత్రలు

నారదుఁడు.

కశ్యప ప్రజాపతి,

కద్రూవినతలు — కశ్యపుని భార్యలు.

శేష

వాసుకి,

తక్షక,

ఉగ్రక,

కాళియ,

కర్కోటక,

వామన,

పద్మ, కుముద,

శంఖ, బిల్వక, పింజరు. — కద్రువ సుతులు.

సుపర్ణుఁడు — వినతానందనుఁడు.

మంథర — కద్రువ చేటి.

విప్రుఁడు

నిషాది — నిషాదద్వీపవాసులు,

హరి — ఇంద్రుఁడు

అమృతరక్షకులు — ఆదిత్యులు

బృహస్పతి — దిక్పాలకులు.

శ్రీ లక్ష్మీ హయగ్రీవో విజయతేతరామ్.

పీఠిక

ఇదియొక అయిదంకముల నాటకము. ఇందలికథ భారతము నుండి స్వీకరింపఁబడి మృదుమధురమైన శైలిలో నాంధ్రమున గద్యమయముగ వ్రాయఁబడినది. తొల్లి యాంధ్రమున నాటకములు లేవని చెప్పవచ్చును. ఒక యర్ధశతాబ్దినుండియు సంస్కృతాంగ్లేయ భాషలనుండి యాంధ్రీకరింపఁబడిన నాటకములును స్వకపోల కల్పితములగు నాంధ్రనాటకములును, వెలువడుచు భాషాయోషకు భూషల నొసంగుచున్నయవి. సుకుమార మతులగు రాచబిడ్డలకు గుడజిహ్వికా న్యాయమున భాషాప్రవేశము గల్గించి తద్ద్వారా చతుర్విధ పురుషార్థోపాయ బోధకములగు సంస్కృత భాషా గ్రంథముల సారమును గ్రోలించుటకు కాళిదాసాది మహాకవులచే సంస్కృత భాషామయములగు నాటకములు వ్రాయఁబడినవి. ఇప్పటికంటె నప్పటికాలమున సంస్కృతభాషాప్రచారము దేశమున నెక్కుడుగ నుంటయే అట్టి నాటకములు వెల్వడుటకు ప్రబలకారణము. ప్రకృతమున నాంధ్రభాషాప్రచార మెక్కుడుగఁ గల మన దేశమున సంస్కృత నాటకము లధికముగ నాంధ్రభారతీయుల కుపకరింపఁ జాలవు గాన నింక నెన్నియో యాంధ్రభాషామయములగు గ్రంథములు వెలువడ వలసియున్నవి. మనదేశమున నాంధ్రనాటకశక మావిర్భవించు తొలు దొల్తఁ గద్యపద్య మయములైన యాంధ్రకృత నాటకము లుద్భవింప మొదలిడి, పిమ్మటఁ గొన్ని గద్యమయ నాటకములును తగుపాటిగ నవతరించి మరల పద్యప్రచురాంధ్ర నాటకములు ప్రబలుచు వచ్చి

నవి. కాని నేటి మన యాంధ్రభారతీయుల విద్యాభ్యాస పద్ధతుల
గమనించినచో నిప్పుడు మన యాంధ్రభారతీయులకుఁ జేటపెల్లని
తెల్గున వల్లిన గద్యమయ ప్రబంధములట్లు పద్యప్రబంధము లేమంత
ముపయోగపడఁ జాలవని తోఁచక మానదు. కావుననే ఆంగ్లభాషఁ
బట్టపరీక్ష గాలిచి సంస్కృతమున వలసినంత ప్రవేశముగలిగి, యాంధ్ర
మునఁ జక్కని యభినివేశము గల యీగ్రంథకర్త, నాటకమంతయు
గద్యమయముగనే వ్రాసెను. ఇంతే నవలాంధ్రదేశము యొక్కయు వారి సం
తతులయొక్కయు నాగరికతలయందుఁ బ్రవేశపెట్టఁబడు భావములు
ప్రేక్షకులకుఁ గన్నులు గట్టినట్టు స్ఫురించును. తల్లిదండ్రుల కామారుఁ
వడత యెటులుండవలెనో చక్కగ తెలియఁగలదు. స్త్రీసామాన్యతయు
వారి బిడ్డలయు, ఇతర వ్యక్తులు ... ఇాదర
రసము పండితైక వేద్యము గాక ... తో పాటు
సంతోషజనకమై గోచరించును. ఇట్టి నాటకములవలన వర్తమాన
భాష యందు వ్యాపింపఁజేయు గ్రంథములకుఁ భారతమాతృ
గర్భమున భగవంతుఁడు ఉదయింపఁజేయుఁగాత.

[illegible] కృష్ణాచార్యులు,

శతావధాని.

శ్రీవాణ్యైనమః

అమృతహరణము

ప్రస్తావన

ఉ॥ ధర్మము గీడు నొందుచు, నధర్మము పైకొని విద్విషన్మహా
ఘర్మనిదాఘమేర్పుగతిఁ గాఁచియు వెట్ట యమాంబ దాల్చినా
వర్మముసేసి మాజనని వంతలఁ దీర్ప సముత్సహించు నా
కర్మశరణ్యుఁ డాద్విజుఁడు గల్క్యవతారుఁడు మిమ్ముఁ బ్రోచుతన్॥

(నాంద్యంతమున సూత్రధారుఁడు)

సూ—నటీ, ఇటు రమ్ము. ఈ సామాజికుల కలకలముం జూడ నాటకమునకుఁ ద్వరపడుచున్నట్లున్నది. సర్వమును సజ్జిత మయ్యెనా?

నటి—ఆర్యులు సూత్రముం బట్టియుండ నన్యథా యగునెట్లు? సర్వము సిద్ధము. ఆజ్ఞయా?

సూ—సరిగాని మనవారిపుడెంతయు గద్యపద్యాత్మకంబు లగు ప్రయోగంబుల కలవాటుపడినవారు. గద్యములందలి శ్రమ వారికిఁ బద్యములం దీరుచుండె. నేఁడట్టి విశ్రాంతి దొరకమి నేమిసేయుదురో యను భయము గలుగుచున్నది సుమా.

నటి—ఎంత బలవంతులకును గార్యము పట్టసిఁ గాతర్యము దప్పదు గాఁబోలు, మఱి రాగమునుదన మేల? అందఱి యట్ల పద్యములేల వ్రాయరాదు.

సూ—గడుసుదివనూ? నీవు మాశాస్త్రిగారిని యింత నెంటఁ గూడ లేదే? మంచము ముందు నీవంటివారి స్నేహమున నేనైనఁ జెడుదుగనేమో?

మన సామాజికులు గడుంగడు నవప్రియులగుటంబట్టియు, నాంధ్రంబున నీగద్యసంస్కారము చిరాకాంక్షితమగుటంబట్టియు నీమార్గముం దీసి. నవమెల్ల యనవద్యంబుగాదుగద ? గుణజ్ఞులీపరిషదులు. గుణమే గ్రహింతురుగాక. వారి యనుగ్రహంబున మనదోషంబులుగూడ గుణంబులే యగు. సందియము లేదు.

నటి—ఆర్యా యేమంటిరి ? అనుగ్రహమున్న దోషములుగూడ గుణములగుననియా ? ఔర, యాగ్రహబలమంత దొడ్డదిగా ? ఏమో నావంటి మూఢుల కేమెఱుక ? ఇన్నినాళ్ళు మీ శుశ్రూషలోనున్న నాకొక్కనాఁడైన యీమర్మముం దెలుపరైతిరే. నాయెడ నార్యపుత్రుల కెప్పుడు దోషములే దోచుటంబట్టి గాఁబోలు.

కానిండు, ఘటనాఘటనాసమర్థు లార్యపుత్రులు. దోషముల గుణములఁ జేయుటకేమి, గుణముఁ దోషముల —

సూ—ఆగు మాగుము. దానికే యాశద్రివ త్వరపడుచున్నట్లున్నది.

పోయివత్తము. నిష్క్రమణము.

శ్రీ వా[illegible]క నమః

అమృతహరణము.

ప్రథమాంకము.

౧ రంగము. కద్రువ మందిరము. కద్రువ—మంథర.

కద్రు—చేటీ, నేను వినతను బిలిచితిని. సాయంకాలమైనది. కృష్ణరా
త్రి లేతెంచినది చీకటిపడకముందే [illegible] వచ్చెదము.

మం—[స్వగతము] మీ వినత[illegible]వచ్చెదనా? [జనాంతికము]
వినతమ్మ లేక మాయమ్మ కష్ట[illegible].

కద్రు—మంథరా, ఏమది, ఏమో యనుచున్నావు?

మం—అయ్యో, ఏమి లేదమ్మా. నామాట[illegible] నను[illegible]. (జనాంతి
కము) నీకు లేని వగపు నాకేల?

కద్రు—అదిగో, వగ పనుచున్నట్లున్నావు, వగ పేటికే? వింతమాటలు.

మం—[illegible] [illegible] అక్క[illegible] సఖ్య మునినట్లు, వింత
లైన నాకే[illegible], వంతలైన నా కే[illegible]మ్మా? వగ పంటినా? పోని,
[illegible] [illegible] బాగు[illegible]నా?

కద్రు—[illegible]మే! వగపులంట, కాకున్న వలపులంట. పాపము,
[illegible] [illegible] [illegible]. ఎవరిపై పనే నీ [illegible]?

మం—[illegible] [illegible]ల్లి, [illegible]కలు లేవు పిల్లులు లేవు. ఎంత పిచ్చి
[illegible]మ్మా! కల్ల కపటములు జూడ[illegible] జూడ నొల్లవు!
[illegible] [illegible]? ఎవరి [illegible] [illegible] [illegible]. ఆ విన
తమ్మ [illegible] [illegible] [illegible]! ఆమె కేమి, యదృష్టశాలిని.

ఒక్కఁడైనను నుక్కుమీరిన శౌర్యశాలి యనూరుఁడు. సూర్యుని రథసారథియై యరిగెనఁట గదా!

కద్రు— ఏమే మంథరా, ఈపేరు నీ కెట్లు సార్థకమయ్యెనే! ఉక్కుమీఱినవాఁ డనూరుఁ డొక్కఁడైన, వాని కీడగు నాయెవ్వరు నాపుత్రులు లేరా! వాని నొక్కని నిట్లేల శ్లాఘించెదవు?

మం— అమ్మా, నా కేమియు నొడివఁ బనిలేదు. నీ వడిగితివి గనుకఁ జెప్పెదను. నీకుఁ గల్గిన యన్యాయమునకు నాకే వగపగుచున్నది. నీకు నూర్వురు బలయుతులగు పుత్రుల నొసంగిన వాఁడే, ముద్దులపట్టి యని గాఁబోలు, నాపె కంటెకన్న బలశాలుల నిద్దఱి నొసంగియున్నాఁడు. రేపటి నాఁడు దొలఁగించినను నీ గతి యేమగునో నీ వెఱుఁగకున్నావు. నీవు వట్టి ముగ్ధరాలవు. లోకములో నందఱి వంటిదానవు గావు. సవతి సఖ్యమునకే మురియుచున్నావు గాని యసుఖ మేలుగ బలుచున్నదని యెఱుఁగవు. నీవు నూర్వురఁ గనియుండఁ దనకిద్దఱు పుత్రులు చాలు నఁట! ఆనూర్వురకన్న బలవంతులు మాత్రము గావలయునఁట! ఎంత యబల! వంగి వరములిచ్చు మగఁడుండఁగాఁ దన కేమి కష్టమో! అక్కవగు నీ కెందులకు పుత్రులుండఁగ దనకెక్కువవారు జోటమేలయని గాఁబోలు, ఆహా, ఇట్టి మానవతి నిచటనే జూచితిని!

కాని ఏమి నా వెఱ్ఱి? ఆమె యెటువంటిదైన నాకేమి? నా పుట్టి మునిఁగెనా? చిన్ననాఁటి మొదలు నీ యింటియందుండి, నీతోఁ గలసిమెలసి, తోఁబుట్టువువలెనే నన్ను జూచుకొనుచున్న మమకారము చేసి యిట్లంటిని గాని నాకుఁ గావలసిన దేమి, తల్లీ? మీరును మీరు నీరక్షీరములవలెఁ గలసి మెలఁగుట కన్న నిందెవ్వారికి నెక్కుడు వాంఛ లేదు. నీయున్న దినములచే పొంతనము యిట్లాడితిని. నీకనిష్టమని నూరకుండెదను. నీవు నిదమోలోచింపుము. నీకన్న కడుపుఁగాచికొనుము. నాకంతియ చాలు. ఎవరెట్లైన నాకేమి?

కద్రు—మంథరా, ఇదంతయు నిజేమా? నీ మాట లన్నియు మనస్సును జెయి కొట్టి గలఁచుచున్నవే. కాని గన్నులఁ బొరదీసినట్లున్నది. చూచితివా? వినత సాధుగుణోపేత యనుకొంటిని గాని యిచ్చకను లాడి నా యిల్లుద్రవ్వ నని యెఱుఁగను గదే! దాని వినయము భయము జూచి, పాపము, చిన్నది యని యుపేక్షచేఁ బట్టుక పడితిని గాని యిట్టి కుచ్ఛితముల కూబి యని కలనైన నెఱుఁగనే!

నా నూర్వురు పుత్రులకన్న నధికబలు లిద్దఱుగావలయునని యీమా దానివరము? ఔరౌర, ఆ కశ్యపార్యుని కెట్టివరము లిచ్చుటకు నోరాడెనే? కంచె చేను మేసిన దని నట్లు కన్నతండ్రికే ద్రోహబుద్ధిజనింపినప్పుడిఁక సవతితల్లికి సహానము లేదని యేదువవలెనా? ఏమి పాపము పండినదే, మంథరా! కానీ, ఇంతకింత యీ వినతను వేధింపకున్న నాపేరు కద్రువ యనఁబోకు.

నా తల్లితోడుకన్న దీని నెక్కుడుగ జూచినందుకా నాకీ బహుమానము? దీని మునిమునినగవులు ముక్కచెక్కలు గాను! దీని వగలు వలపులు, దీని మాయలు మర్మములు మండిపోను!

మం— అబ్బో, ఏమి మాటలు? ఏమి మంతనములు?

కద్రు— నా కన్నసంతానముం జూచి దీని కన్నులుగాలిపోయినవా? తనకు లేదని యేడ్చిన నొకకన్ను, ఒరులకున్న దని యేడ్చిన నింకొకటిపోయె ననుమాట నెఱుఁగదు గాఁబోలు! చూడుము నా పంతము, దీనిని దీని బిడ్డలను పదభ్రష్టులఁ జేసి దాస్యమున ముంచియెత్తెదనో లేదో! నా బిడ్డల యుసురు గదా యిది పోసికొనినది? వారల నైలమోపులు దీనిచేఁ గట్టింపకున్న నన్నడుగుము.

దాని బిడ్డ లంత బలవంతులుగా! బలవంతులు పడు పాట్లు చూచెదవు గాక. దిక్కుచెడి నేలకూలినంతనే గాని పక్షులై వరుస విలపించుట జూచెదవుగాక.

తనబిడ్డలకై పెట్టికొనినట్లు దీక్షితముద్ధ్యానించినది. తగిన ఫల మనుభవింపక పోదులే. కార్యములు నేను నెఱుగనట్లే యుండవలె. కినుకలేక వాత వెట్టినను. వేగిరము రావలెను. పోయి పిలచెదను.

మం—ఇదిగో పోవుచున్నాను. (స్వ) ఇంతవరకు నీవు యత్నముకాం గినదాని కంత్రము కూర్చినది. బిడ్డలకు శక్తి వచ్చినప్పటికి మాయదారికి చేతఁగాదొకింత కట్టుపడి. లేకున్న, నా వినతకంత గావలసినదా? దానికి తగిన శాస్తి గావలసినదే.

---

౨. రంగము — వినత మందిరము

వినత—అహో! దైవయోగము! తనగర్భము దా భేదించుకొను పిల్లి పాప మేమి వచ్చునా? ఎన్నినోములు నోచితి, నెన్ని వ్రతము లూనితి? ఏమి లాభ మేమి? నా సవతి బిడ్డలున్నది గాని నా పిల్లలు దూరమై నా బిడ్డ సర్వాంగ సౌష్ఠవ ప్రకాశితులై, గుణవంతులై నిర్భయులై నన్ను గాచుకొందురని గాచు యుండుదానై నేను మదిలేక యొకరియూడిగమునకు డాసురాలనై యుండగను గదా! వాని కిట్లు వ్రాసియున్నది గాబోలు,

కాని, కంటియైనను గుడ్డియైనను బ్రతికియుండిన నదియే చాలు. తక్కువ నోములు నోచి యెక్కువ ఫలముల కెగబడిన లాభ మేమి? పూర్వజన్మమున నొకరి బిడ్డల నెడబాపితినో, ఎవరి యుసురు గాసికొంటినో నేఁ డనుభవించుచున్నాను. ఇంక ననుభవింపవలసిన దింకెంతో నా కష్టములు తీరునా? నా యుసురుగొట్టిన దానికి నా బిడ్డలు తీరుగా ననుగాచు

తప్పను [illegible] గాదుగదా.
నా యదృష్ట[illegible] కే దాసి [illegible]. భయమేమి? నా
[illegible]? ఒక [illegible] పెట్టిన వారము
గాని బుట్టిన [illegible] యెంతదయ,
ఎంత దాక్షిణ్యము! [illegible] నా
తల్లిని [illegible] ఈమె [illegible] నెట్లు దీర్చికొందునో
తెలియదు. [illegible] సవతుల
సఖ్యము [illegible]!

ఎన్ని జన్మ[illegible] దాసినై యూడిగము సేసిన నా
ఋణశుద్ధి చేసి[illegible]! నా [illegible] శాప మొక
శాపముగాదు. ఆ దాస్య మొక దాస్యముగాదు. నా తల్లికి
నే దాసిని గానా? నాబిడ్డలు నాకు దాసులుగారా? అట్టి
[illegible] దాసి నయ్యెదను. ఇది నా కిహపరముల సాధకమే
యగు. తేజో[illegible] నా [illegible] జీకటి వెలుతురు
[illegible] పాదసన్నిధి నా
బంధ[illegible] నా భాగ్యము గాదే! ఆమెకు
దాసి నగుట [illegible]! ఆమె నాటికి దాసినై నను ధన్య నగు
దును. నాజన్మ [illegible]. ఆ ఋణ [illegible] నెంతదూరమున
[illegible]దో!

ఎవ రక్కడ?

మం—(ప్రవేశించి) [illegible] నేను [illegible], వేళ యైనది, విహారము
నకు [illegible].

విన—[illegible] గా
[illegible], [illegible] నాపూవు లెత్తుము.
([illegible].)

3. రంగము.—కద్రువ మందిరము.

కద్రు—ఏమి చిత్రము! ఇంతలో నెంత మార్పుగల్గినది! నియతమై నిర్ణీతమై చరించు లోక మంతయు నొక్క పెట్టున గజిబిజి యైన ట్లున్నది. కన్నులు చూచియుఁ జూడకున్నవి! వీనులు వినియు వినకున్నవి! క్షణ మొక యుగముగఁ దోఁచుచున్నది. నితాంత ము నిర్వికారముగ నుండు నా మనస్సుగూడ, నేలొకో, మహా ప్రవాహమునఁ జనిచని సుడివడిన ట్లున్నది.

అంతరంగమున నావినతదప్ప నింకేమియుఁ గాన్పింపదు దానికప్ప టనాటక మంతయు స్మరణకువచ్చినకొలఁది నాయొడలు దహించుకొని పోవుచున్నది. ఓరోర, యెంతటి విషకుంభ మీవినత! నా యంకమున నుండి, నాకై ప్రాణములనైన విడచునట్లుండి నా సిసువులయుసురు పోసికొనెగా! తన యనూరుఁడుచచ్చి బ్రతికినను బుద్ధి రాలేదా! అన్యులదుఃఖ మాత్మకుఁ జేటని యెఱుఁగదు కాఁబోలు. ఛీ! ఎంతటి పాపాత్మురాల వైతి వే! నిన్నారక విడచిన యములవాండ్రు నన్నుఁబట్టి బాధింతురేమో! నిన్నిచటనే దాస్యనరకమునఁ ద్రోసివచ్చెద.

నైనఁ జినఁ గార్యము గాదు. అపొద్దటు గ్రుంకునంతలో నది నాటినవిషబీజమునింద్రజాలకుని వగిది మొలపించి, పెంచి పెద్ద జేసి, చిగురువెట్టించి, పూతఁబూయించి, ఫలములఁ బండించి దాని మాయాఫలమును దానినే దినిపింపకున్న నాయీఁడుపుట్టుక పుట్టుక కాదు.

(చేటి ప్రవేశము)

చేటీ, మనమంథర వినతలువచ్చు చున్నారేమో చూడుము.

(చేటి నిష్క్రమణము)

ఇంత సేపూరక వారిపోవుచుంటినే గాని క్రియోపాయమంతయు నరయనైతిని. ఈ పోయి వచ్చునంతలో నిట్లున దానిని నామాటలఁబడవైచి దానిద్రొటదాసింగట్టివైచెద. నిలువఁబడినచో

నామాయామపు దాని పహాయు లోకయియాడా? చూచెదగాక. చేటీ.

(వినత మంథర ప్రవేశము.)

ఇదిగో వచ్చితిరా? ఇంత తడ వేలాకో యని మరలఁ జేటిని బంపనుంటిని. ఇంతలో వచ్చితిరి.

విన—చాల తడవైనదమ్మా. దానికిఁ దోడు మంథరతోఁగూడ వాకిలియొద్దకు రాఁగనే గడపదగిలి పడఁబోయితిని.

కద్రు—అయ్యో!

విన—అదేమో యపశకున మనిపించెను గాని యప్పటికే తడవైన దని యూఁగక వచ్చితిమి. పోవుదమా?

కద్రు—నీకునడచుట గష్టము చేమో? లేకున్నఁ బోవుదము.

విన—కష్ట మేమియు లేదు. పది యడుగులు నడచునప్పటికి నొప్పి పోయినది! పోదము రమ్ము.

---

౧. రంగము.—సముద్రతీరము. కద్రువ వినతలు.

కద్రు—వినతా, ఏమది, నేఁడీ సముద్రుఁడు మేరమీఱి నుంకింపుచున్నట్లున్నది? ఆ కరినికరముల కరాఘాతము లేమి! ఆ వాతోద్ధూతములైన తుంగతరంగము లేమి! ఆ యుచ్ఛలించు జలకణాసార మేమి! తచ్ఛటాచ్ఛాదితమగుచున్న యాగగనతలం బేమి! అంబుధి వెల్లివిరిసి పల్లందురు. ఇదియ గాఁబోలు.

విన—అక్కా, నీ రౌద్రమునకు నాహృదయ మావంతయుఁ జలించుట లేదు. నాకుఁ జూడ నిచట శృంగారమే స్థాయిగ నున్నది. ఇమ్మహాసముద్రుని యందిది యొక ఉత్కళికామాత్రము గాని యాధిక మేమియుఁ గాదు. అంత మూర్తికంత శాంతమే గుదురనోపి భూమండలం బొక్కుమ్మడిఁ గబళింపఁడా! ఇదియంతయు నాతని విలాసమని దలఁచెదను.

నాకుఁజూడ నీవార్ధి యొక యుద్యానమునుం బోలియున్నది. ఆ విద్రుమలతల యలంకారము నీ వెట్లు మఱచితివమ్మా! ఆ ఘనఘనపాత్రలచే శోభితమై రంగస్థలంబై కేవలము నాటకప్రయోగంబునుం బోలి పొలుపుగాంచుచున్నది గదా!

ఆ నీరికగాఘాతములకా నీ వెఱపు? ఆమాత్రము సంచారము లేమి నాశృంగారము ప్రౌఢమగు టెట్లు? ఇది యూ నీభయహేతువు? వలదు వలదు. ఆహా మకరసంగతి నుప్పొంగుచు దివంబునుంబోలి దీప్తమై, యుదారమై, గంభీరమై యొప్పురత్నాకరుండు విలసిల్లెడునో తిలకింపుము. మహాసత్త్వములగు నాగుల శిరోమణులది యా దీప్తి. మహాపవిత్రశీతపీడితులగు మునులకు సౌఖ్యహేతువగు వాడబాగ్ని విలసనము.

ఆ సముద్రుని గాఢాశ్లేషముల నప్పల ముదితలై కెలంగ మగాఁబోలు. తా నెంతయు భయకంపితయైన ట్లివ్వనలతాలాస్యమభినయించుచున్నది.

కద్రువ—ఇది కపటశృంగార మంచువు కాఁబోలు. కాని, యల్లదే, యా సముద్రుని యుత్తుంగనీలిమ యే దిక్కులనెల్ల నలముకొనుచున్న ట్లున్నది. అన్నిటికన్న నా యపరదిక్కునఁ గాలమేఘములపైఁ గాలమేఘము లెట్లు పెనఁగొనుచున్నవో చూడుము. తనను నమ్మి తనయొడఁ దలఁదాఁచుకొను నభ్యాగతు నెంచక సంరక్షించుట కతఁడేమి యీచండాలునికి విసము పోసెనా! తనమీఁద నప్పులపై నప్పులు బడుచుండ మిత్రధర్మమును బాటించి సహస్రకరములఁ గాదికాపాడుచుండునే! దుష్టులకుఁ జేయు తుష్టి యిట్టి ఫలమ్మునే యీనెడు గాఁబోలు!

ఏమి చిత్రము! మరల నింతలో నెంత తిమిరాగాశి పెరిఁగినదో చూడుము. వీని కిప్పుడు రాహుమహాదశ పట్టినట్లున్నది గదే!

దుష్టుల యభ్యుదయము శిష్టుల పరిభవమునకేనా? లోక
బాంధవుఁడే యతఁడు. అతనికో వీని కేనాఁటివగ?

లేక యీరసమా? అతని వసుసమృద్ధికిఁ దన విషసమృ
ద్ధిని బ్రతిసేయుచున్నాఁడు గాఁబోలు. ఎంత మాహాత్మ్యము! ఇది
వఱకితని తామసము ఘనమై గట్టులందును, నీరై యితని
నిలువునందును మాత్రమె చూచితిని. నేఁడెట్టి దుర్దినమో,
యది ఘనాఘనమై యబ్భాయుం గప్పఁజూడ నయ్యెను.

విన—అక్కా, నేఁడు నీ వేలొకో యతివచించుటఁ గనుచున్నాను. ఈ
భావోద్రేకమేల గలిగెనో దెలియరాకున్నది. అమాయకుఁడు
నిరపరాధి యగు నాసమిత్రుని యున్నట్లుండి శపించుచు
న్నావు. నీ భానుని కేమియు భయము లేదు. నారకంబునం
గిల్బిషంబుల దిగనాడి కీర్తికాయుఁడై వెడలు పుణ్యాత్మునిం
బోలె యిప్పుడ యత్తేజోమూర్తిం జూచెదవు.

సముద్రుని నైల్య మనుచున్నావు. నైల్య మతని రూపమం
దుండిన నుండుఁ గాక. అతని గుణమునం దావంతయు లేదు.
గుణరూపభేద మెఱుంగని దానవు గావు గద. నైల్యము లేని
యెడ నైల్య మున్నదనుట పాడిగాదు. అందులో ధీరులలో
ధీరుఁడు, నుదారులలో నుదారుఁ డీ సాధుసత్తముని యెడనా?

పోనీ, యీ వసుమంతునిపై యీరసమనుట కితఁడు వసు
మంతుఁడు గాఁడా? తనకు లేకున్నఁ గద యితరులదాని కాస
పడవలయు. ఆ సూర్యుఁడు దినమణి యైనచో, దివ్యమణు
లితని గృహాంగణమున నన్ని లేవు? అతని వసుమత్వమున కెట్టి
లోపము లేదు.

ఆ సూర్యుని కరములు సహస్రములై యుండుఁగాక. క్రిందై
సాచిన కరము లెన్నియైననేమి? సహస్రములైన నేమి, కత

సహస్రములైన నేమి? మిన్నై యిచ్చు కర మారత్నాకరునిదై
యుండగా? సత్వము ప్రధానముగాని సంఖ్య ప్రధానమా?
ధారాగ్రహణముచే జీవించువాఁ డా సూర్యుఁడు. వాని ప్రశం
సతో నయ్యెడి దేమి, పొయ్యెడి దేమి?

మరలుదమా? నామాటల కలుగవలదు సుమా. వాదము
నకు వాదించితినే గాని యీ సముద్రుఁడు నాకుఁ జుట్టమా,
ఆ సూర్యుఁడు నాకు దాయయా?

అల్లదె చూడు. ఆకసమున మునిఁగి తేలుచున్న ట్లా సూర్యు
ని బింబము శుచియై, శుభ్రమై ప్రభల నీనుచు నెట్లు నేత్ర
పర్వము గావించుచున్నదో!

కద్రు—కర్ణపర్వమైనది. ఇఁక నేత్రపర్వమా? అది సరిగాని, యీ సూర్య
బింబమును ధిక్కరించుచు వచ్చి నిలచిన యాధవళాకారముఁ
జూచితివా? అశ్వముగనున్నదే! నిజముగ నశ్వమా, లేక నా
కన్నుల భ్రమయా? హల్లకల్లోల మగుచున్న యీ మాయా
సంద్రము గ్రక్కివైచిన ఫేనపుంజమా? నాకేమియుఁ దోఁచ
కున్నది.

వినత—సహజధీరవగు నీకేలనమ్మా యీ యుత్తలపాటు? ఇంకను
సముద్రుని మాట మరవకున్నావు. సముద్రుని ఫేనపుంజము
గాదు; దివమునుండి రాలిన యుల్కయనదగు. ఆహా, నిక్క
ముగఁ బైన నాయఖండ నీలాంబర విలసనము, క్రింద నీయఖం
డకాలాంబుధి విసరణము! ఈ రెంటి నడుమఁ బ్రదోషరమణీ
యంబగు మహాపురుషు గీర్తిని బోలి యీ యశ్వరాజు మూర్తి
సుస్థిరమై యెటుల నున్నదో!

కద్రు—వినతా, నీయుపమానము రమ్యమయ్యు నతిగూఢముగ
నున్నదే! ప్రదోషమున మహాపురుషులేడ, వారికీర్తియేడ?

ప్రదోషకాల మందువా నాఁటి మహాపురుషుఁ డా దోషాక
రుండుగాక మఱెవ్వఁడు? ఈహయరత్నము వానిం బోలియున్న
దందువా?

విన—అయ్యో, ఇందు దోషాకరుం డెవ్వఁడు, గుణాకరుం డెవ్వఁడు?
ఆ సుధాంశు, నా శుభ్రాంశు బోలియున్నదంటిని.

కద్రు—అవునమ్మా, నీమాటలలో నేమియుదోసము లేదు. ఆదోషాకరు
నందును దోసము లేదందువా?

విన—అయ్యో ఉండిన?

కద్రు— సరి. అల్లదె యతిధవళంబైన యశ్వంబు నందు సంపూర్ణ
చంద్రునందుఁ బోలె వాలప్రదేశంబునందు నల్ల, నా కగుపడు
చున్నది. నీకు నగపడుచున్నది గదా?
ఇప్పుడు నీయుపమ పూర్ణోపమ యైనది.

విన—(విషణ్ణయై) నీ వేకన్నులం జూచితే, యక్కా? అతినిర్మలవపు
వంబున నల్లయెక్కడిది? నల్లమాట ముమ్మాటికిఁ గల్ల. కల్ల. కల్ల.

కద్రు—నీవతా, ప్రాకృతదై చూచియుఁ జూడకున్నావు. నిదానించి
చూడుము, నల్లయుండిన నేమిచ్చెదవు?

విన—అక్కా చూచినను జూడకున్నను నాకన్నులనే నేను నమ్మ
వలయును.
అంతభ్రాంతి హేతువేమున్నది?
ఏమిచ్చెదనందువా? అది యిది యననేల? నాశరీరమును
నీకిచ్చెదను. నీ యిచ్చవచ్చినట్లు నన్నుఁ బాలింపుము.

కద్రు—అమ్మచెల్లి! ఎంతకఱకు మాటాడితివే? సరి, నాకు నదియ ప
ణముఁ బెట్టుము. అమ్మహాశ్వము ధవళదేహమున నల్లకల్గిన
నీవు నాకు దాసివి. మణియందు నల్ల లేకున్న నేను నీదాసిని.

విన— అదియే పందెము.

కద్రు— అదియు పందెము.

వినం— అయ్యాశ్చర్యంబుఁ డాసి చూచివత్తమురమ్మా.

కద్రు—(రెండడుగులు చని శంకించి) అమ్మ, అమ్మ, ఇపుడు చీకటిపడు చున్నది. రేపకడ వచ్చి చూతము. ఉచ్చైశ్శ్రవంబేయైనను మేఘశ్యామలములగు నీపచ్చికబయళ్లంబడి మఱలుట దాని వశముగాదు. రేపకడఁ దప్పక వచ్చి చూతము.

ద్వితీయాంకము.

౧ రంగము. కద్రువ సౌధము—కద్రువ—మంథర

కద్రు—వెల్ల నల్ల యంటివిగదే. వెల్ల నల్లయగుటెట్లు?

మం—అదుగో, యీ వెల్లజాబిల్లి నడుగరాదా? నీకు నాకుఁ గావలసి నంత నల్లచూడుగో.

కద్రు—వాఁడేమెఱుఁగునే! వెల్ల మున్నీటం బుట్టెను; వెల్లమిన్నే గట్టులం బెరిఁగెను; వెల్లమన్నీఁడుదలఁబెట్టిన నట్టెనిలచె. కులగోత్రములే గాదు; వీని నిలువు గొలువులు నట్టివి. వెల్ల వేసముఁ వెల్లచేరుపుచుంటయే వీనిపని.

మం—అయ్యో, కువలయానందకరుండగు చంద్రుఁడుగదమ్మా. వీనిఁ గన్నులారఁజూచినఁజాలుఁ దాపత్రయంబులు జెల్లారునట్లుండునే వీఁడు నీకెట్లు ప్రత్యర్థియయ్యె?

కద్రు—ఎట్లుందువమే మంథరా? వెల్ల నల్లగఁజేయఁ బూనిన నా కెదురై జగము నల్లనంతను వెల్లఁజేయసమకట్టిన సామంతుఁ డుగాఁడే వీఁడు?

మం—సమకట్టిన మాత్రన సామంతుండయ్యెనా?

కద్రు—అయ్యో, వీనియాగడము నీకేమెఱుక? సమకట్టిన మాత్ర ననుమన్నావు.

ఆపయోముఖముం జూచి భ్రమిసితివిగాఁబోలు. నిలువునవిషముంట నీవెఱుఁగవు వాని నీతి జాతి మర్మములు నీ కేమైనఁ దెలియునా ?

మం—తెలియ కేమి? వానిజాతి బ్రహ్మజాతి, నీతి రాజనీతి. నేనే యననేల? ముల్లోకము లీవార్త నెఱుంగును.

కద్రు—ఆహా, నిజముగ మర్మమెఱింగి మాటాడితివిగదే. తండ్రి విప్రుఁడు; తాను రాజు; ఇఁకఁ గావలసినదేమి? కొడుకు వైశ్యుఁడా? ఆ శిష్టదంపతుల కడుపు పంటఁ జే యీ ఆతతాయి! ఆ యత్రిమహర్షికిఁ బుత్త్రుఁడా? ఆ యనసూయ వీనిం గనెనా? ఆహా! ఏమి కారణార్థము? సరిగాని వీని బ్రహ్మత్వమున నొకవేళ నాసత్యలోకమే యబ్బె ననుకొందము. వీని రాజత్వమున కే లోకమో?

మం—రాజులు స్వార్థరహితులు; పరార్థైకజీవులు. అట్టియెడ వారికి రాజ్యాంతమునఁ బుణ్యజనోచితమైన లోకమే ధ్రువము. ఇఁక నితఁడో సాక్షాద్రాజయోగియనఁదగు నక్షయకలావిభవుఁడు.

కద్రు—మంథరా, తెలిసిమాటాడుచున్నావో తెలియక మాటాడుచున్నావో గాని నీమాటల చమత్కారము నీకె దగియున్నదే

మం—ఏమమ్మా?

కద్రు—ఏమిలేదు. నీవనినట్లా వెల్లరాయని పరార్థజీవనమే యాతని స్వార్థరాహిత్యమును వేనోళ్ళఁ జాటుచున్నది. వేఱుగఁ జెప్పవలెనా? ఇఁక వీని క్షాయోగివార్త, కలాక్షయత్వమె దోడు వెట్టినచో సాక్షాద్విభూతిపురుషుఁడగు రాజశేఖరుఁడై యుట్టిపడవలసినదే.

అయిన, వీని కైలాసమేడనే?

మం—ఇచ్చటచ్చట ననసేల? ఆ రాజశేఖరుని కొక్కటే కైలాస మాశ్వశురగృహాంగణమున. ఇతఁడో కువలయ సార్వభౌముం

కంటిని గదా? ఈతని రాజ్యమున కాశలేయంతయులు.

కౌద్రు—సరిసరి, ఇంతటి యాశాపిశాచి నీకఁ జూడము గాఁబోలు. ఆకప
మను మహాసముద్రమున నొక యొంటుటాకువలె మునిఁగి తేలు
చుండు వీని రాజ్యాశ లాశలం దాటుఁగదా? వీని తత్వం బిపుడు
దెలిసినదిపో. వీనిగుణగణ మెద్దియైనఁ గానిమ్ము. దాని నడంచుట
కాలోభంబొక్కటియె చాలు. వీని రాజ్యఫలము గువల యా
నందమా? ఇఁక వలసిన దేమి? కలినాటకంబునకుఁదగిన సూ
త్రధారుం డమరె.

హం— కలినాటకమా? చంద్రుఁడు సూత్రధారుఁడా? ఏమో
యమ్మ, నీవు చేదువుల సరస్వతివి. ఆచేదువుల సామ్యముల
మర్మములు నీకే దెలియవలె. పాపమునకుఁ బుణ్యముఁదోడను
రహస్యము నెఱుఁగునంతటి గల గ్రాహినిగాను. నీకును మహా
గ్రీష్మములు వాపిన వాఁడీ చల్లనిచూపుల చందమామ. వాని
యేలుబడి నీలోకమంతయు రంజిలుచున్నది. వాని కరచరణ
ములఁ గన్నుల నద్దికొని శమించుచున్నది. నీకింతపగదాయ
యకుటిలాకో నే నెఱుఁగను.

కద్రు—నీవు బేలవే, నీవేమియు నెఱుఁగవు. పడఁతులనేచు పాతకి
వీఁడు. నీకుఁ జుట్టముల సురభియయ్యెగా? వీని రాజ్యము నేమే
మో యగ్గడింపుచుంటివి. నే నెఱుఁగ ననుకొంటివి గాఁబోలు.
ఆఁడువై పుట్టిన నీకు జాత్యభిమానమైన లేదయ్యెగదే. చల్లని
వారయుఁట, చల్లని రాజ్యమఁట. వీఁడు రాముఁడనుకొంటివా,
వీనిరాజ్యము రామరాజ్య మనుకొంటివా! వీఁ డొక రాజేనా?
తరాజులరాజు, ఏదీ, యీతని రాజత్వమున రాజ్యము లేమైన
రాణకు వచ్చెనా? ప్రజలెవరైనఁ బ్రాభవముం జెందిరా?
విద్యలు విలసిల్లెనా? కళలు గణుతికెక్కెనా? వర్ణములు వాసి

గాంచెనా, ఆశ్రమంబు లభివృద్ధియయ్యెనా? వటికే యారా జ్యము?

మం—(స్వ) శ్రుతిమించి రాగమునఁ బడుచున్నది. ఈయారోహణావరోహణములఁ దవిలిచూతము. (ప్ర) దేవీ, యతఁడేగాకున్న భూమిలోపలఁ బూర్ణవిధులింకెవ్వరు? అందులో రాజులది యసిధారావ్రతము. వారిసాధుత్వ మా పరమేశ్వరునకే యెఱుక. కానియట్లని యీ యమృతకల్పుని దూఱుటకు నాకు నోరాడకున్నది సుమా. ఈకళానిధివల్లనేది క్కుదిక్కుల వారలు దెలివి గనుచున్నారు. ఈవసుఖనివల్లనే విబుధులు గడుపారఁ [illegible]ఁ గనుచున్నారు; ఈమహావిధువల్లనే శిష్టులలరఁగ దుష్టులలయుచున్నారు; ఈసత్ప్రభునివల్లనే మోదించి కువలయం బెచ్చుగాఁ గూర్మి గనుచున్నది అవుర, ఈ రాజుమహిమ యేమనవచ్చు! తమము వారించి, యరులసంతతినడంచి, యన్వరతిడించి, హరిపదమాశ్రయించి, పూర్వాపరంబు లేకచ్ఛత్త్రంబుగ నేలుచున్నవాఁడీ ద్విజరాజు. ఇహమునఁ గీర్తికాముఁడై వెలసినవానిని వీసిం దక్క నింకొక్కని గని విని యెఱుంగ.

కదు)—ఎట్టెట్టూ? కీర్తికాముఁడై వెలసెగా యీ ద్విజరాజు! వీని రాజత్వము నపేక్షించు నంతటి యభాగ్యులైరా యాద్విజులు? ద్విజహాతకులకు, హంతకులకేగాని సద్విజుల కీరాజ్యమున నిలువ నీడయైనఁ గానమే? వీని బూదివెలుంగుఁ జూచి పాప మాఛాందసులు దెల్లవారిన దనుకొనిరి గాఁబోలు.

నీ కేవంక చుట్టమే యీ నిశాచరుఁడు? వీనిం బట్టువలెఁ బొగడుచున్నావు? నీమాటల నూరక పోనియ్యరాదు. ఈ రామరాజ్యమునకు సంతసించుదానవు నీవొక్కతెవెగా! ఆ, ఆ రామునికి నీ రామకుం దగిపోయినది పో. వాని రంజనకు ధామ లింకేరుం గఱఁగుట లేదు; రాళ్లు గఱఁగుచున్నవి.

సుమమా లాంకమలములు గుములుచున్నవి. ఇదిగదా వీని పౌరు
షము? పోనీ, యు దెబ్బైన మండిపోనిమ్ము. సాధ్వీరత్నము
లావద్దినులజోడ యీకిరాతునికేల? తన్మిత్రుఁడు దనకుఁ
బ్రాణమిత్రుఁడుగా? తనను బిలచి బిచ్చము వెట్టినవాఁడుగదా?
వాఁడాధూమకేతువుఁ మింగనున్నపుడు వేవేగను దెంచి, వాడి
కరములఁ బఱపి, శత్రుని చెండాడి దన ప్రాణములు గాచెనే?
అట్టి మిత్రుఁ డెదురైనపుడు వాని విభవముం జూడఁజాలకయో,
దనకు ముఖము చెల్లకయో, యటునిటు మసలుచుండు. అతఁ
డటుగను మఱఁగినంత నతఁడు కళత్రంబుల జోడం బోయి తల
యెత్తి తన దిక్కైకనుఁజూడనోపని యాపూర్ణులఁ జెఱగాని చెఱ
బెట్టుచున్నాఁడు. అతఁడటు మునుంగుటఁ జూచి యాతని ధనము
నంతను నొడిలోఁ బోసికొని పోవు వాఁడు వీనిని దొంగయనక
దొరయనుచున్నావా? లోకములోన మిత్రులు ద్రోహులుం
దురుగాని యిట్టి మిత్రద్రోహి నిఁకఁ జూడఁబోము.

మిత్రద్రోహముతో నయ్యెనా? ఆగురు విషాదయోగమ
దెట్లు? అది దెబ్బపెట్టిన వాఁడీ మహాపాపిగాఁడా? సత్పదవర్తినని
తత్సతీపదవర్తియయ్యెనే? ఇఁక నాగురువుకలల గాని నందుకు
దక్షిణయని గాఁబోలుఁ దనకళవాతని యింట భద్రముచేసివచ్చెఁ
సాంప్రదాయికుఁ డీ గురుద్రోహి! ఛీ! వీని ముఖము జూడనగునా?
రాజేనని ప్రజలపరిశ్రమలం బాపి, వారికి హాయినొసఁగు మిష
చే వారిని మాయ నిద్రంబడఁ ద్రోసి, వారి చైతన్యంబుల వ్రా
నాడి, కరము దిమ్మి, వారలయాయువుల హరింపుచున్నాఁడు. వల్ల
కాటికాపరి, వీని కేటి దయ? ఏటిదాక్షిణ్యము? నీటఁ బుట్టి
నిప్పు లేకుండఁ గాల్చుచున్నాఁడు. ఇంటనుండి యిలుగుద్దలిం
చుట వీనివృత్తియైనది సుమా! భువిని మిత్రద్రోహులుందురుగాక,
గురుద్రోహులుందురుగాక, తన ప్రజకుఁ దా ద్రోహమాచరిం

ను వాఁడీ రాజు వీని రాజవాహనంబు గాల్పనే? విశ్వద్రోహీ, వీనికింకను ద్రోహమున్నదా? చిత్రములలోఁ జిత్రము! ఇన్ని యనరాని దుర్ఘోషముల కాకరుఁడయ్యుఁ బుత్రమిత్రకళత్రంబు లొకవంకను, నిండిన కొల్వుకూట మింకొక వంకను వెంటరాఁ దగుమానని తలయెత్తికొని చిన్నెలు వన్నెలతో వినువీధింబడి పోవుచున్నవాఁడీ బండశిఖండి. వీనిమచ్చ మాయ! వీఁడేటి నీ రాజబంధువు?

చూచితివా, తన యీ దోషాకరత్వంబు నంతను బాపుకొనుటకుఁగాఁబోలు సుధాకరుఁడై దాకినదంతయు వెల్లచేయుచున్నాఁడు. నల్లని చీఁకటి నంతయు వెల్ల. నల్లని కొండలన్నియు వెల్ల. నల్లని సంద్రము వెల్ల. అది యిది యననేల? వీనిపోఁకునఁ జిమ్మచీఁకటులు వెలవెలఁ బాఱుచున్నవి. వీని రాజ్యమే వెల్లవెలుంగయ్యె. నల్లని భూమి నంతను వెల్లఁజేయక విడుచుటకుఁ గాఁబోలు నీ కాలనేమి? తన సీమం దాఁ బడియుండనోపని యీ మాయమారీచుం డెగటాప్ప రాముఁ డెడనున్నాఁడో గద? మొన్నటి యా మహాగ్రహణమైన వీనిని మ్రింగదాయెనే! లోకము నిష్కంటకంబై యుండెడిది. పాపీ చిరాయువని వీనికింకను దినములు పెరుఁగుచున్నవి గాఁబోలు. కానీ, కాల మేరికిని గడువరాదు. వీని పాపము బండినకల్లనా కాలపురుష విజృంభణమే దాపయ్యెడిని. ఆకాలసముద్రముపొంగి పొరలి, మింటికెగసి, భూనభోంతరము లేకమైనపుడు వీని కలా వార్త, వీని భూభృత్త్వ మా నేలఁ గలియకుండు టెట్లో చూతము. వీనికపుడే దిక్పాలకుఁడు, ఏ పూర్వమిత్రుఁడు, ఏ సమయసంధు లడ్డము వచ్చెడినో చూతము.

మం—దేవీ, నీవు ఘరిపించినవి శరములు శాపములనరాకున్నవి. నీవే మీఁదై యాచంద్రుఁడే క్రిందైనచో నిప్పటి కాతఁ డంతశే

య్యం బడియుండవలసినదే. కాలగతింబట్టు వారి కడ్డపడు వా రెవ్వరు? పంతములతో నేమి? పని బూనవలె, ఫలము లందవలె.

అదిగో, నీకోర్కె యిప్పుడే ఫలించుచున్నట్లున్నది. కాలుమబ్బొకటి యాచంద్రునిం గ్రమ్ముచున్నది. ఆ పెనుభూతము నోటం బడి వెడలినప్పటికిం గదా. ఈగుడ్డి వెన్నెల నుండరాదు. పొద్దైనది. ఇంకం బోయి పరుందమా?

కద్రు—ఆహా, నీవంటి చెలులుండంగా బ్రొద్దు వోవుట కేమి? రమ్ము. సమస్యాపరిష్కారమైనదిలే.

---

౨ రంగము— కద్రువమందిరము.

కద్రూనాగ సమావేశము.

(ప్రవేశము:—శేషుండు, సుముఖుండు, తక్షకుండు)

శేషు—సుముఖా, మాతృశ్రీ మనసందఱినీ వేళం బిలుచుటకుం గారణ మేమో, నీకేమైనం దెలియునా?

సుము—నాకేమియుం దెలియదు. శీఘ్రముగ రమ్మనుటచే నేమొకో యని వచ్చితిని.

శేషు—అదిగో, క్షేమక వాసుకులుగూడ వచ్చుచున్నారు. మంథరా, మేము వచ్చితిమని మాయమ్మ కెఱింగింతువా?

మం—చిత్తము. (నిష్క్రమణము)

క్షే—మన యనూరుని క్షేమవార్త యేమైనవచ్చినదా?

శేషు—నిన్ననే వచ్చినది. మాతృశ్రీ వినత కెఱింగించి యిప్పుడే వచ్చుచున్నాను. పుత్రప్రవాసమునకుంగాం బోలు నామె యతిఖిన్నయైయున్నది.

క్షే—అయ్యో, పోవునప్పుడైనం జూచిపోవుదము.

(కద్రువ, సుతులు కర్కోటక వాసుకి ఉగ్రక, సురాముఖ కుముదులు ప్రవేశము. ఉన్నవారు నమస్కరింతురు.)

కద్రు—శతాయుష్య మస్తు.

నాయనా, మీయమ్మ కేమి కష్టము వచ్చెనో యనుకొనుచున్నారు గాఁబోలు. నిజముగఁ గష్టమే వచ్చినది. కాని నాకావంతయైన భయము లేదు. మీరిందఱు పుత్త్రులు నాకుఁబెట్టని కోటలై చుట్టునుండఁగ భయమేటికి? మిన్ను విఱిగి మీఁదఁబడినను నేఁజలింపను.

వాసు—తల్లీ! విషయముం దెలుపుము. దానికింత ప్రస్తావనయేల? నీభయమేమి? దానికిఁ గారకులెవ్వరు? చరాచరంబులలో నీకుఁ గాని వారెవ్వరైననేమి? ఈక్షణమునఁబట్టి పరిమార్తుము. లేదా, కట్టి తెచ్చి నీ పాదములఁ బడవైతుము.

ఉగ్ర—యక్షరక్షోగణంబులైనఁ గానీ, తచ్ఛిరంబుల ఖండించి, యారక్తస్రవంతి! భగీరథుండు భాగీరథింబోలె, నీకన్నుల మ్రోల నవతరించునట్లు చేయనే. ముల్లోకంబులు దల్లడిల్లినను, నేను నాప్రతిన వీడువాఁడను గాను.

తక్ష—సోదరులారా, మీవీరాలాపంబు లస్థానంబు లనిపించెడిని. చూడఁబోవ నాకిది యేమో గృహచ్ఛిద్రముగ నున్నది. ఎండకన్నెఱుఁగని మాయమ్మగారుల బాధ యేమి యుండఁగలదు? కానీ, యెవరెట్టివారైనను యుక్తాయుక్తంబగు ధర్మసూక్ష్మం బరసి వ్యవహరింతము. దాన సంకటములన్నియుఁ బాయు.

కద్రు—అన్నలారా, మీమాటలకు నాయాత్మ యొకింత సేద దేఱినది. నాకష్ట మింకఁ దీఱినట్లే. వినుండురా, నిన్న సంజెప్రొద్దు మీ సవతియగు వినతయు నేనును విహారమున కేగితిమి. మాకనతి దూరమున వజ్రనిభంబగు హయరాజంబొక్కటి పచ్చికఁదినుచుండె. తచ్ఛాయాఫలము గాఁబోలు నాహయవాలంబున

మచ్చయొకటి నాకన్నులఁగట్టినట్లుండె. అదిమాచి 'తెల్లదెనల్ల'
యంటి. దాని కేలొకో యావినత రోషించి నేను గృష్ణపక్షపాతి
నని, యుల్లసమునఁబందెము సలిపె. నల్లయుండినఁదాను నాకు
దాసియగునఁట; లేకున్న నేనుఁదనకు దాసింగావలయునఁట. అడ
కత్తునఁబోకనై. నేనియ్యకొంటి. దాని ధైర్యముఁజూడ నల్లయుం
డినను దానిం దెల్లఁగఁ జేయఁగలట్లున్నది. నా కేమియుఁ దోఁచ
కున్నది.

శేషు— తల్లీ మహావిపరీతము సంభవించినది.

ఏకమాతృబలమే దైవబలమందురు. మీ యిరువురఁజూచి
కొని మాతట్టి బలము ద్విగుణమని పొంగుచుంటిమి. హా హా
దారయకు నామెకును నీకును వైరముఘటిల్లుట మాదుర
దృష్టంబుగా కిం కేమి? విషమపరీక్షం జిక్కికొంటిమి. దైవఘ
టనం దెలియఁగరాదు.

సుమ— అమ్మా, నిన్నారక 'యమ్మా' యని పిలుచుచుంటిగాని యామె
వాత్సల్యంబులో నొకపాలైన నీవలనం గొననైతి. అనూరుఁడు
నే నభేదముగనుండుచుంటిగాదు. ఆమెయు మాయిరువురి యెడ భేద
మెఱుంగదు. అనూరుఁడు దన యధికారమున కేగుచు నాకును
దల్లికిని జెప్పిన మాటలు ప్రాణంబులవలెఁ దాల్చియున్న
వాఁడ. ఇపుడు గర్తవ్యమేమో నాకు దురూహ్యముగ నున్నది.

కద్రు— నాయనా, వినత నీయెడ నెంత ప్రేమగలది నే నెఱుంగనా?
నీకన నేమి? నాకెట్టి వినయవిధేయతలం జెలంగుచుండెడి? ఇట్టిసుగుణ
వతి నాకుఁ దోడగుట నాయదృష్టం బనుకొంటిని గదా? దాని
కిట్టి ద్రోహబుద్ధి జనించుటగూడ నా పాపఫలమే యనుకొను
చున్నాను. కాలముగాని నాఁడు గడ్డి గఱచునందురు. ఒక్కనాఁ
డొక్కమాటపలు కెఱుంగమే. నేఁడు దీని కీవంచనాభావ మెట్లు
పొడమెనో? లోకములో నెందఱో సవతిబిడ్డలను యాడిపోసి
కొనుచుందురు. దానికా యసూయ గూడఁ గానవచ్చెడిది గాదు.

నానూనుల్వురు దయచూపిరియును, దన యిరువురకే నావారనియు నెన్నుమూరుకో యనుచుండెడిది. అట్లే యనుకొంటినిగాని యింతగడుసూదవమునను వగవని యీగడియనుగూడ నమ్మఁజాలకున్నాను.

ఏమియైనను, మీరెగదా నాకు దిక్కు? మీతండ్రికే నిండు నిధి బట్టితి. ఆయన తపశ్చరణమునకు భంగమొనర్చి యాపాపముగూడ నొడిఁ గట్టుకొన నొల్లను. మీతల్లిని మీరు రక్షించుటో, నా సవతికి నన్ను దాసిం గమ్మనుటో మీకే వదలితిని.

మిమ్ముఁగ బలదర్పుల నూర్వురఁ గడుపారఁగంటిని. పెంచి పెద్దఁజేసితిని. ప్రాణములకై దేయైనను నూరుగఁజేసి మీపైఁ బెట్టికొని యుంటిని. మీరందఱుఁ బ్రయోజకులైయుండ నా కాలము సవ్యముగఁ గడచి, నాకిఁకఁ గావలసినదేమి? యనుకొంటిని.

బానికి దాసినగు టేలొకో? ఇదేటిపందెమో? నా ప్రాణములే యడిగిన నుత్సవముతో నిచ్చియుందునే. సడికన్నఁ జావు మేలలయ్యెడు. దానికిఁకఁదగిన దాసి యగుపడకుండెను గాఁబోలు! ఇంతకు నాప్రారబ్ధము. దాని ననిన లాభమేమి? హాం హా, దైవహతక !

శేషు—తమ్ములారా, మీమీయభిప్రాయమేమో దెలుపుఁడు. ధర్మం బిదియని పరిష్కరింపుఁడు. ధర్మరక్షణ పట్ల ధైర్యరక్షణ మావశ్యకము. సుఖదుఃఖము లనిత్యములు. ధర్మమొక్కటే నిత్యమై నిలచునది. ఎప్పట్టునైన ధర్మమునకు హానిరానీఁజనదు.

తక్ష—అగ్రజా, ఇట్టితఱి ధర్మాధర్మ పరిష్కారముఁ జేయుటకు సకల లోకారాధ్యుండవగు నీకన్న నింకెవ్వరధికులు? ఆ యధికారము నీయదియ. నీమాటయే మాకు వేదవాక్యము. నీవాచరిం

చునదియే మాకు నుత్తమోత్తమమైనధర్మము.

(అందఱూరకుందురు)

శేషు—తల్లీ, నీఋణమింకేవిధినైనఁ దీర్చికొందుము. ఆహయముచ్చై శ్శ్రవంబేయగు. దాని ధావళ్యంబు నకలంకంబేయగు. ఆమె యునిష్కపటమైయుండ నోపు. మీరొండొరు లిట్టి పన్నిదము నఱచుట విధిచెయ్దియనిపించెడిని. దాని కెదురొడ్డ నారెవ్వరుకీ యద్భావ్యం తద్భవతి.

కద్రు—(నిట్టూర్చి) జౌరౌర, నాపురాకృత మిటుండ నెవరి నేమనఁగలను! మగఁడేమి చేయఁగలఁడు? బిడ్డలేమి చేయఁగలరు? ఎవరిమంచి చెడుగులు వారివి. ఒకరికొకరు గర్తలు గారు. ఒకరి కర్మఫలము లింకొకరు గుడువఁ బోరు.

ప్రాయము వచ్చుదనుకనే బిడ్డలను వివేకము నాకేలఁ జెడవలె? తోడునకు దాసి నగుదునను ఖేద మటుండ నాకన్న బిడ్డలె నన్నుఁ దెగనాడిరను భేదమింకొకటి దోడయ్యెనే! కన్న వారికిఁ గాకపోయిన నాబ్రదుకేలైన నేమి? ఛీ! నూర్వురఁగనిన నేమి, వేవురఁగనిన నేమి? కడుపుచేటుగాక! ఏ క్షుద్రజీవికింత సంతానము లేదు? హా, కశ్యపార్య, పతి చింతలేమి సుతులకెంత యలతినైతి. ఈదుష్టకోటింజూచి నాకడుపు దఱుఁగుకొని పోవుచున్నది.

నన్ను గాదనిన వీరందఱేమైన నాకేమి? రేపా జనమేజయుండు చేయు సత్రంబున వాని హోమగుండంబునఁ బోయిపడనీ. దేహమంతయు మంటలుగ్రమ్మ, తలప్రాణము దోఁకలఁ జేరి, తప్పించుకొను నుపాయము లేక, మనస్సు మనసున గ్రుగ్గుచున్నపుడైన నాకడుపుమంట వీరికిఁ దెలియవచ్చునేమో? ఇట్టి మాతృఘాతకు లుండిన నేమి? మండిన నేమి? నేనీక నిలువఁజాల. ఈ శాపదగ్ధులముఖములు చూడఁజాల. నాగతి నేఁ బోయెదఁ

గాళ. (అని నిష్క్రమింతురు. హాహాకారములు.)

శేషు—యద్భావ్యం తద్భవతి.

కరో—యద్భావ్యం తద్భవతి! ఒకదిక్కు మా ప్రాణవాయువు లెగిరి పోవుచున్నవి. తల్లి శాపము దప్పకే దగులునందురు. అహా, మాదురితదుర్విపాక మేమనవచ్చు! జనమేజయుండేట; సత్రం బట; హోమాగుండంబట; మా మేనులు బ్రుంగుటయట. మాకన్నతల్లి కడుపుమంట జల్లార్చుట కింతకన్న సులభోపాయ మరయఁ జాలకుంటిమి గదా? మాతృసంరక్షణంబునకుఁగానివి, యే న్యాయసూత్రంబులు, నేధర్మపన్నంబులు దగులఁబెట్టెనా? మాకన్నఁ దీర్పరులెఁక లేరని విఱ్ఱవీగుచుఁ జర్వితచర్వణంబులు నుచ్ఛిష్టంబులైన శుష్కవాక్మకలంబులఁ జదివినంత నే లోకము మెచ్చెనా, దైవంబిచ్చెనా?

వినతల్లి పేరంటమునకు లోపము వచ్చునని దమ తల్లిం జంపుకొను వెంగలులు, మూర్ఖులు, కిరాతు లీకాద్రవేయులేనా?

శ్లో॥ నాస్తిమాతృసమాచ్ఛాయా
నాస్తిమాతృసమాగతిః
నాస్తిమాతృసమంత్రాణం
నాస్తిమాతృసమాప్రియా ॥

యని స్మృతులు బురాణములు బల్కుచున్న వే? 'మాతృ దేవోభవ' యని వేదము లుద్ఘోషింపుచున్న వే. తల్లిం బోనాడి సవతితల్లిం దలఁబెట్టికొనిన నిహమా, పరమా? అంతటి నుశీలయే యైనచో నీపణంబు లొడ్డుటేల? అశ్వము తెల్లగనుండిన నేమి? నల్లగనుండిన నేమి? అశ్వంబు నల్ల లేకున్న మాయమ్మ దనకేల దాసి గావలె? ఇట్టి విపరీతము లెందైనఁ గనిరా? వినిరా? దేశకాలపాత్రంబు లరయక, ధర్మాధర్మంబు లొక్క రూపయగు. అపాత్రంబగు ధర్మం బధర్మంబ యగుంగాని, ధర్మం

బు గానేరదు. ఇహపరములకుఁగాని ధర్మాంబోఁడీవేళ సృష్టించు వారెవ్వరు?

'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ' యని దాలిచేసు వులం జదువమే? ఇప్పట్టునఁ బరార్థము పరమార్థముగాదనియే యెఱుంగుపడి. మీమీయూహ లేమైనఁ గానిండు నేను నా తల్లి ఖేదంబు వాపెద, నామెఋణంబుఁ దీర్చికొనియెద. కానిండు.

(నిష్క్రమణము.)

3 రంగము.—కద్రువ మందిరము.

కద్రు—ఔరౌర, నా కన్నకడు పిట్లు గాలిపోయెగా? హా, యింకెవ్వరు నాకు దిక్కు? ఈమూర్ఖులలో నొక్కండైన లేఁడా నన్నాలకించువాఁడు? నాకష్టము దీర్చువాఁడు? నా మాట యనిన జవదాఁటరని దలఁచితినే! ఆపొద్దటుపోఁడుచునంతలో నెంతైన సేయఁగలనంటినే? ఈ యవినీతుల నమ్మి చెడితింగదా? వేకువ లేచి వేయిజేగడిము లాడుదురే. వీరి కిప్పట్టున నీ యైకమత్యమ దెట్లుగుదిరె? నాకై గుదిరెఁ గాఁబోలు.

అల్లదె యాదీపకళికగూడ నా కృచ్ఛ్రభవమును జూడఁజాలనట్లు వెల్వెలఁబాఱుచున్నది. నాబిడ్డల మేనిరక్తమె గడ్డకట్టెనా? నా పాటు దప్పించువాఁడొక్కండైన లేఁడా?

కర్కో—(ప్రవేశము) తల్లి, లేకేమి? నీ కర్కోటకుఁడె నీయుండ నున్నాఁడు. లే లెమ్మ్మ నీకష్టము దీర్ప వచ్చితి, వాలమూలంబున నేల? ఆ యశ్వము నిలువెల్ల నల్లగఁ జేసివైచెద. ఆ మహేంద్రుని గతి యేమయ్యెడినో దఱువాత.

కద్రు—(నిదానించి, నిట్టూర్చి, కౌఁగిటకుఁ జేరఁదీసి,) నాయనా, యీక్షణమెగా నేఁబుత్రవతినైతి. దాస్యపదరమునఁ బడ నున్న నన్ను దప్పించితివి. నీవె నా పుత్రుఁడవు. నాయాశీస్సు లన్నియు నీయవియ. నేటితో నీఋణంబు దీరె,

ఇఁకఁ దెల్లవాఱినది. ఎండ దెరఁదీయకమున్నె నే నావినతను బిలచికొనివచ్చెద. నీవా వాలమూలంబునఁ గాలసూత్రంబునఁ బట్టియుండుము. ఒక్క త్రుటిలో మనపని యయ్యెడు.

౪ రంగము- సముద్రతీరము:- కద్రూవినతలు- అశ్వము.

కద్రు—వినతా, మన పన్నిద మతిచిత్రముగ నున్నదే! ఆ హయమే నీకుఁ దెలుపై నాకు నలుపుగ నుండదు గదా? తెలుపైనఁగావలె, నలుపైనఁగావలె. విషమావస్థ ప్రాప్తించినట్లున్నదే? దాస్యంబునకేమి గాని లోకములో నేమి నింద వచ్చునోయని భయమగుచున్నది. మన యంతరంగములు లోకులకేల? సవతులొండొరులు సహింపలేక చేసిరందురు.

కానీ, రోటిలోఁ దలదూర్చి రోకటి పోటునకు వెఱచుట గాదు? లోకు లేమైన యననీ, యొడిగట్టితి. అల్లదె, యాగనుపడునదేనా యశ్వరాజము?

వినత—ఔనౌ, నదియైయుండు. అక్కా, నీవనినట్లు నాకును గుండియలదురుచున్నవమ్మా. ఒకతల్లి కడుపునఁబుట్టిన యాఁడుపడుచులకుఁ దీసి పోవని నెయ్యంబున నిన్నినాళ్లు మెలంగి నేఁడిట్టి మాటపడవలసివచ్చె? మ్రింగరాని కడియయ్యెనే! దైవఘటనం బెరికి దాఁటరాదుగదా!

కద్రు—అదేమే, మన పరీక్షకు నిలువఁజాలనట్లా యశ్వము చెంగుచెంగున దాఁట మొదలిడినది! అయ్యారె, మెఱపు మెఱసినట్లయ్యె. ఆతఱుకాఱుఁ గదియించు టెట్లు? దాని వాలముం దిలకించు టెట్లు? అదిగో, మనవైపునకే మఱలినదిలే.

వినత—అక్కా, చల్లని యీగాలి కెరటముల తాఁకున మేనులు పులకలార్చుచున్నవి. ఇఁక నాతురంగమం బూరకుండుటెట్లు? దాని

యానంద మహోదార్యములయందు. దృష్టి నొకవంకఁ జేసి వల్గితగతి
నయ్యశ్వకతి వచ్చుటఁజూడఁ బ్రహ్మతత్త్వంబునఁ గర్మబంధం
బుల విదళింపుచు వైరాగ్య, సాక్షాత్ ఆ శుకయోగిం జూచినట్లు
న్నదిగదమ్మా! ఎంతలో నెంతడాసినది! పిలచినట్లు వచ్చుచు
న్నదే. ఏమి చిత్రము!

కద్రు—రా, రా, యీగట్టెక్కుదము. ఇచట మన మెదురుగ నిలచి
నచో నది బెదరి యెటుపోవునో. చపలుల కొకదిక్కన నేమి?
(గట్టెక్కుదురు).

విన—అయ్యయ్యో, నీమాటలోనే మఱలిపోవుచున్నదే మనముకో
నినది వినెనా యేమి? అయ్యయ్యో!

కద్రు—పోనీ యాపాముఁగుఱ్ఱమును! నేను జెప్పలేదా? నన్ను చేట
వంచించుటకే వచ్చినది గాఁబోలు నీమాయామృగము?
అదిగో, యదిగో, చూచితివా వాలమూలమున నల్ల?
చుట్టినట్టెట్లున్నదో చూడు, చూడు, చూచితివా? అంతయుఁ
దెల్లగఁ జేసిన బ్రహ్మయాతోఁకం దీర్చి దిద్దలేక పోయెం గాఁ
బోలు. ఎవరో తలుపు కొని వచ్చినట్లుపోవుచున్నది. ఆ కొంత
మున నా మేఘములపైఁ బడునా యేమి? సరి.

విన—(చూచి, తలవంచికొని మఱలి సాగును. కద్రువ వెంటఁజనుచు.
పదియడుగులు నడచి) అక్కా, యిఁక నేఁ జేయవలసిన దేమి?
నా పణంబు నేఁ జెల్లింతు నీకు సందియము వలదు. ఈక్షణమా
దిగ నేను నీకు వశవర్తిని యనుకొనుము. నీ పాదము లంటి చెప్పెద.

కద్రు—చెల్లెలా, కానిమ్ము, లెమ్ము. ఈక్షణంబున కేమి? ఏమో,
మాటకు మాట యనుకొంటిమిగాని, దానిని నిలుపదీయవలె
నని నిష్ఠ నాకేమియు లేదు. నీదాసీత్వంబునఁగాని నేను ధన్యం
గాకపోను. లోకములో మాటయొకటి చాలు కావలసిన దది.

విన—అక్కా, నాకును గావలసిన దదియు గదా? నా వాక్యానమున
కెను రాడకుము. నీకు దాసినై ధన్యనయ్యెద.

అమృతహరణము

తృతీయాంకము

(విష్కంభము)

శేషుని మందిరము.

శేషు — ఆహా, యనుకొనినంత యైనది. నాఁడు మాయమ్మనుఁ దోడ్ప
డుట ధర్మమా, యధర్మమా యని వితర్కించుచుంటిమి. అధర్మ
మని యకార్యమని పరిష్కరించితిమి. కాని మాతల్లికిఁ దోడ్పడ
వలసిన వాఁడు దోడ్పడియె. వెల్ల నల్లయయ్యె. ధర్మం బధర్మంబుచే
నోటువడియె. ధర్మాధర్మంబు లాయాకర్తలకు భుక్తంబులుగూడ
నగుచుండె. రేపటి కొక్కవత్సరంబె పూర్తియయ్యెడుఁ గదా.

కాలగతి [illegible] సరాదండ్రు. కాని మాబోంట్లకది యచ్ఛమైన
దర్పణంబు పోల్కినున్నది. మాభావిదశయంతయుఁ జిత్రము
నందు వలెఁ గన్నులఁ గట్టియున్నది. మాయమ్మ వండించిన ఫల
ముల మేముగాక యీభువిలో భుజించువారెవ్వరు? ఎదిరిపక్షం
బున నవ్వినతాసూనుఁడు నామెగాస్య ప్రభంజనుండాగరుడుండు
బుట్టి పెరుఁగుచున్న వాఁడు గద! అతనిబలపరాక్రమంబు లమే
యంబులు; దినదిన ప్రవర్ధమానములుగనున్నవి. పుట్టిననాఁ
డె వాఁడు భూనభోంతరమ్ములం గలియదిరుగఁడె! నాఁడుగురి
సిన కుసుమవర్షంబులు, నాఁడు మ్రోసిన దుందుభిధ్వానంబులు
నాఁటిశుభనిమిత్తమ్ముంబులన్నియు వమ్మగునెట్టు? అవియన్ని
యు నావైనతేయునియభ్యుదయమునకేగాక మాకాద్రవేయుల
విధ్వంసమునకును లక్షణంబులయ్యెడుఁ గదా! వానియమృతము
మాకువిషంబగుటిది యెట్టిదైవదుర్విపాకమో యెఱుంగరాకు
న్నది. ఒక్కతండ్రికిగనిన సంతానమై సౌభ్రాత్రంబున మెలం
గుచు లోకసంగ్రహణ పారీణులమై యుండ వలసిన వార మిట్లు
జ్ఞాతివైరానలంబుజ్జ్వలింపఁ జేసి దావంబునకు మహావనమట్లు పూ
ర్ణాహుతిగావలసిన వార మైతిమి. కానిమ్ము. "అవశ్యమనుభోక్త

వ్యం కృతంకర్మ శుభాశుభం” ... ... ఆగరుడుఁడు విష్ణ్వంశ సంభూతుఁడు! మాకై పుట్టెం మాయాయువులతోఁ దన తల్లి ఋణంబుఁదీర్చికొనఁగలఁడు. మహాత్ముండాతఁడు. జనని కానందకరుండగుట గాదు. జగదానందకరుండె యగు. సందియము లేదు.

తృతీయాంకము.

౧ రంగము. కద్రూమందిరము.

వినత— నాతలిదండ్రులిడిన పేరు నేఁడు సార్థకమైనది. మాయక్క నన్ను 'వినతా' యని పిలిచినపుడెల్ల నాయవస్థ జ్ఞప్తికివచ్చుచున్నది. పరతంత్రనైతిని. నాఁడా మాయమృగం బేల రావలె? దానికై నేనుపణం బేలయొడ్డవలె? ఒడ్డితిపో, లోకులందఱి యట్ల నగలో నాణెములో వస్తువాహనంబులోగాక నా దేహము నేలయొడ్డవలె? ఆకశ్యపార్యుం డడిగినచో నేమందును? ఎందు కీపణము పెట్టితినందును? ఆయన కేసుఖ మేమిలాభము గూర్చితినందును?

నాయవివేకమున నాయనూరుం డట్టి వికలాంగుఁడై వందులకే యాతండ్రి యనరాని వేదన ననుభవించెనే! తన తపమంతయు వమ్మయ్యెనని విలపించెనే!

సంపూర్ణుఁడీ సుపర్ణుఁడు. ఆకశ్యపార్యుని యానఁదలనిడి యెట్లో వీనిం దక్కించుకొంటి.

వీనియోగము రాజయోగమనిరే? ఏయోగమో యిప్పుడే పట్టినది. నాఁటి శుభనిమిత్తములు, నావిప్రాశీర్వాదములు, నాకాలజ్ఞుల గణితములన్నియు నిరర్థకములయ్యెనా? ఆకశ్యపార్యుం డీకుమారుని ముఖమైనఁజూచి యెఱుఁగఁడే? పుట్టిన దాదిగ నేఁటికిఁ బదునాఱువర్షంబులైననుఁ నాతపోధనునికి బిడ్డనిఁజూచుఁ బ్రియము పొడమదయ్యెనే? లేక నా యీ

యకృత్యంబుజోడ నరసి నాముఖముఁ జూడనొల్లక మిన్నకుండెనా? కాకేమి? తను యింటఁదారు దాసులగుట మాతల్లి బిడ్డల నుచుట. వాఁ్రసెంగాక లోకములో నెందైన నిట్టి విపరీతము గలదా? ఆహో, యీగృహమేధి కీజన్మలోఁ బాయని కళంకముం దెచ్చిపెట్టితిని. అడవులఁ దపముఁ జేయఁబోయిన వానిని యడవులనే యిలఁగట్టి కాపురము సేయుమంటిని.

నాయుపచారము వాపికొను టెట్లు? నాకెవ్వ రిట దిక్కు? నామొఱాలకించు వా రెవ్వరు? నాకష్టము లెట్లు గట్టెక్కు? ఈదాస్యాంబుధిఁ దాటించుఁ గర్ణధారుం డెవ్వఁడు?

సుపర్ణుఁడు (ప్రవేశము.) అమ్మా, నాగులు రమ్మనుచున్నారు. పోయివచ్చెద.

విన—నాయనా, ఎక్కడికెక్కడికో పోవలదు. వేగరమ్ము.

(సుపర్ణుఁడు నిష్క్రమణము)

ఈసుపర్ణుం డనుకొందునా, ముకుఁబచ్చలారని బాలుఁడు గదా? భూమిమీఁదఁబడిన దాదిగ దాస్యజీవియయ్యెనే! వీనికా బలపౌరుషములుండునా?

ఈదాస్యమున కావలియొడ్డు గలదా? ఏముని సన్నిధము సఱచితిని? ఏనాఁటికిది బాయవలయునంటిని? అట్టి యొడంబడిక లేమియు లేవయ్యె. కనుక నాకద్రువ దయాదాక్షిణ్యములె నాకుఁ బారంబయ్యె.

నాసుపర్ణుం డెన్నటికైన నన్నుఁ గడతేర్చునా? నాయిడుమలు వాపునా? నే నెన్నటికైన మఱల నాకశ్యపార్యుని ప్రమోల వినయాంజలు లర్పింతునా? నా కంతటి భాగ్య మున్నదా?

అహో, కాద్రవేయులారా, మీకు మీజననికి నేజన్మమున నేమియపకార మొనర్చితిని? నాయనూడు నొక్కని బిలచిన నోట

మిమ్ముల నూర్వురఁ బిలుచుచుంటినిగదా! వాఁ డశక్తుండగుట నాకును వీరె దిక్కని యెంచితినే! నా యాస లడియాసలయ్యెనా? పుణ్యమునకుఁ బోవఁ బాప మెదురగుట, నాలిఖిత మిటున్నది గాఁబోలు. నాగతి యెట్లైనఁ గానిమ్ము. నాబిడ్డల కెవరు దిక్కు? వారలఁ జీరు వారెవ్వరు? వారల సేమం బరయు వారెవ్వరు? నాదాసీత్వంబున వారలును దాసులయిరిగా? ఆయనూరుఁడు జన్మచేఁ బరతంత్రుండై యీసుపర్ణుఁడు కాలపరతంత్రుండయ్యె. ఎవరి కర్మ మేరు దప్పింపగలరు!

కాని సహజసౌహార్దంబుననో, దేశకాల పరిజ్ఞానంబుననో యితఁడా కాద్రవేయులఁ దన భుజపీఠంబునఁ బెట్టికొని విధివిరామము లేకుండ నింగికి నేలకుఁ బరువులిడుచు, వారలకన్నఁ దాను బెద్దయైనట్లు ముద్దుసేయుచుండునే? వారలకైన దయరాదా? వారైనఁ దల్లికిఁ దెలుపగాదా? ఏమనుచుంటిని? చాలుఁజాలు. ఆవు చేన మేసిన లేగలు గట్టున మేయునా? ఆ తల్లికొడుకులు గారా వారు? ఒకరిద్దఱెట్లు ఘననేమి?

ఆమె కేమి చేసితినని నాపై యింతపగ? కార్యవాదులకుఁ గారణప్రపంచంబులతో నేమిపని? వారల నడుగువారెవ్వరు? శాసించువారెవ్వరు? వారిది స్వామ్యము. మాయది దాస్యము. ఇంతియగావలసినది. లోకముఁ బాలించునది ధర్మమైయుండ నోపు. కాని లోకము ధర్మముం బాలింపఁబోదు.

ఇంతకు వారలు వీర లేమి సేయఁగలరు? ఆనారాయణుండె మాకు దిక్కయ్యెడు. తత్కృపాపాత్రుండయ్యెనేని నాసుపర్ణుండె వర్ధిల్లెడు. మాదాస్యమె మాకు శిక్షయయ్యె, ఇక మా ధర్మమే మాకు రక్షయు మోక్షమును నయ్యెడు.

హా సుపర్ణా, హా పుత్రా! నాయెడ నొక్కక్షణమైననిలువడే!

౨ రంగము:—కద్రువ మందిరాంగణము.

కాళియ, పింజర, వామన, శంఖ, పద్మ, బిల్వక, కుముద, సుపర్ణులు.

(కాళియాదులు సుపర్ణా, సుపర్ణా, యనుచు నందఱు
పోయి పైఁబడుదురు)

సుప—ఓ, ఓ, ఓ, ఓ, (యనుచు నందఱి నిముదుచు బలుకరించును)

బిల్వ—సుపర్ణా, ఈవేళఁ గైలాసముఁ జూచివత్తము.

సుప—అట్లె గానిమ్ము.

శంఖ—కైలాసమున శివునిదర్శనముఁ జేయింతువా?

సుప—కైలాసమునకే పోయిన శివుని దర్శనముఁ జేయకుందుమా?

వామ—కైలాసమున కేమి? కడుపు నిండినపుడెల్ల కైలాసమే. నైమి
శంబున బ్రహ్మసత్రింబఁట. బలిహారణముఁ జేసివత్తము రమ్ము.

కుము—ఛీ, నీ యాలోచన లెప్పుడు నిట్టివ. కాదు. ఆచోంద మామను
జూచివత్తమురండు. మామ, మామ యనుటేగాని యొకనాఁ
డైన వానికడకుఁ బోమైతిమి.

పద్మ—చందమామ కేమి, ఎప్పుడైనఁ జూడవచ్చును. విభవముచెడి
యున్నపట్టునసే మనము పోయి పైఁబడవలెనా? మహైశ్వ
ర్యముతోనున్న వాఁడా మిత్త్రుఁడు. వానిం జూచివత్తమురండు.

కాళి,పింజ—మిత్త్రుఁడే, మిత్త్రుఁడే.

సుప—ఆ, మిత్త్రుఁడు మిత్త్రుఁడనుచున్నారు. మిత్త్రిమండలమును దాఁకి
నఁ ఆలివత్తురా? బీరములకుఁబోకుడు.

పద్మ—బీరము లేరివ్రో చూతము, రా. నీ వెగురఁజాలననక నావి బీర
ము లనుచున్నావా? అమిత్త్రుఁడుగాదు. అమిత్త్రుని మిత్త్రుఁ డె
వ్వఁడో చెప్పుము. వానిం దన్నివచ్చెదను.

సుప—చెడిపోదువుసుమా?

పద్మ—నీవు చెడక నేను జెడనురా, చూడు, మఱి.

సుప—సరి, రండు. లీలాద్రినుండి యెగురుదము. (నిష్క్రమణము)

(కద్రువ ప్రవేశము)

కద్రు—అంగణమున నున్నట్లుండి యింతలో నెచటికేగిరో నాతం
డ్రులు? ఆసుపర్ణుఁడుఁ బ్రాయమునఁ జిన్నవాఁడయ్యు బల
దర్పంబుల మిన్న. వీరల నెచటి కెచటికో దీసికొనిపోవుచుం
డును. వలదని వారించినను వినఁడు. ఏవేళ నేమి బుద్ధిపోడము
నో, ఏమిచేయునో, ఏమి వార్తదెత్తురో యని యనుక్షణము
నే నద్రుచునే యుందు.

చిన్నవాడు, స్నేహమున మెలఁగుచుండునుగాని యాతల్లి
యేవేళ నేమిబోధించునో? దానిమాయ లెఱింగిన వా రెవ్వరు?
అయినదంతయు దానిమాయవల్ల నేగద? ఏమి లేనివాఁడు నన్నుఁ
జూచి యోర్వఁగ తల్లి నేఁడోర్చియూరకుండువా? కాదు, కాదు.
దాని దుర్మంత్రమేమో గలదు. తల్లికొడుకు లతివినయముఁ
జేయుచున్నారు. కనుఁగలిగియుండినఁ గాని నేమనులేదు.

(నిష్క్రమణము)

పద్ముఁడు, కుముదుఁడు సోలి క్రిందఁ బడుదురు.

కాళి—అయ్యో, అయ్యో, సుపర్ణుఁడనినట్లయ్యెనే.

వామ—శంఖా, పోయి, యమ్మను బిలచికొనిరమ్ము. ఆమె కేమని
చెప్పుదము? (శం, నిష్క్రమణము.)

పింజ—పద్మా, పద్మా, కుముదా, అయ్యో, శోషవోయిరి గాఁబోలు;
సంజ్ఞఁగూడఁదప్పియున్నారే. సరియైన యుపచారముం దెలుపు
వారైన లేరే? (శంఖుఁడు ప్రవేశము).
అమ్మకుఁజెప్పితివా!

శంఖ— అమ్మయు మంథరయు వచ్చుచున్నారు.

(ప్రవేశము- కద్రువ, మంథర)

కద్రు— హా సద్మా, హా కుముదా (అని మూర్ఛపోవును)

(ప్రవేశము, శేషుఁడు, సుముఖుఁడు)

శేషు— నాయనా, ఏమి యీయాడురంతయు? ఎవరు దెచ్చిపెట్టిరి?

కాళి— తెల్లవారి యెప్పటియట్లు సుపర్ణుండును మేము వ్యాయామములఁ జేయుచుంటిమి. పద్మకుముదులను సుపర్ణుండును మాటమాటయను కొని యింటికి కేగిరి. మేము గన్నెత్తిచూచునంతలో నయ్యిరువు రాకాశపథమునుండి యింటిలోకొమ్మ పట్టుకొమ్మ లేక డుల్లిపడు చుండిరి.

శేషు—పింజరా, నీవు పోయి చల్లనినీటిని గొనితెమ్ము. తరువాత?

కాళి—వారివెంట నాసుపర్ణుండును వచ్చి వ్రాలెను. పడినవారు పడినట్లున్నారు. ప్రాణములు గడఁబట్టెనో, కడతేరెనో గూడ నెఱుఁగ రాకున్నది. అమ్మయును నిది విని వచ్చి మూర్ఛపడియున్నది. (శైత్యోపచారము చేయుదురు)

కద్రు—(లేచి) హా పద్మా, హా కుముదా, నాతండ్రు లేమైరి? ఇంకను పడియున్నారా? కన్నెత్తి చూచిరా, మాటాడిరా?

కాళి—అమ్మా, శైత్యోపచారములఁ జేయుచున్నాము; సంజ్ఞరాలేదు.

కద్రు—నాయనా, సుపర్ణుఁడయుచుంటివే? వాఁ డేమైనఁ జేసెనా? వాఁ డేఁకి? నేనేమో మున్ననియే యడరుచుంటినే? సమయమునసే నాయన్నల వారింపనైతినే? ఏడి యాసుపర్ణుఁడు? తానేమి చేసెనో చెప్పిన సిప్పుడైన నాపాట్లు నేఁబడుదునే? ప్రాణములతోఁ గ్రిందఁబడవైచెనా, లేక ప్రాణముల హరించి త్రోసి పుచ్చెనా? నాబిడ్డలు బ్రతికియున్నారా? బ్రతికి రనుటకుఁ జేష్ట లుడిగియున్నవే? కాని కళలుదప్పకున్నవి. ఆసుపర్ణుఁ డేడి, యామహాపర్ణుఁడు? తనపని దీరినదని తల్లికిఁ జెప్పఁబోయెనా? హా!

సుప— (అంజలితో ముందుకు వచ్చి దూరమున నిలచి)

అమ్మా! సుపర్ణుండనైనను దుష్పర్ణుండనైనను నేనుకూడ నీపుత్రులలో నొక్కఁడను. ఆ పడియున్నవారు నాయన్నలు. వారిగతికిఁ గర్తను గాకున్నను గారణమైతిని. సూర్యతేజమున కోర్తుము, కానిపొమ్మని బలవంతము చేసిన వల్లెయని గొని పోయితిని. మార్గమధ్యంబుననే వారు పట్టువదలి పడిరి. మాటమాత్ర మనినచో భద్రముగ దింపి వేయనా? నాయజ్ఞానంబున నిది సంభవించె. వారఖండసత్త్వు లగుట నీపాటునకు సామ్మసిలి మాత్ర ముందు రని తోచెడిని. వారల ప్రాణములు వచ్చుట కామహేంద్రునొద్ది యమృతమైనఁ దెచ్చి యిత్తు నమ్మరో నాపైనలుగకుము. నాయపరాధమింతియ; విప్పి చెప్పితి.

క(ద్రు)—(నిట్టూర్చి) ఓరీ, నాబిడ్డలయుసురులు గొనినది గాక నీసంజీవనీ వ్యాఖ్యలతో నేమిపనిరా? మహేంద్రునొద్ది యమృతమాహరించు ప్రజ్ఞయే నీకుండిన నీపక్షంబులనున్న బిడ్డల కొడ నరయుమి నీ కెట్లయ్యె? వారఖండ సత్త్వులని యీ విషమశోధనంబడఁ ద్రోసితివా?

హా, నే నీవేదన భరింపఁజాల. నాకడుపునఁ దీరని చిచ్చుఁ బెట్టించెగదరా, యావినత? వారోర్పుమానినంత నీవివేక మేమయ్యెటుం గలసె? వారిప్రాణములతో నీప్రాణంబులు గూడ వహించుకొని పోవునను వెఱపైన నీకు లేకుండెనా! వారలు చచ్చిరఁ జాలు, నీవెట్లైనను దనకు విచారము లేదని యీయమ్మ చెప్పి పంపెనా? దానికి నీ వియ్యకొంటివా!

ఇంత మత్సరము నీకేటఁబుట్టె? నీతల్లి నీకుగ్గునఁ బాలుపోసెనా? వెచ్చవెచ్చని మచ్చరంపు నీరుపోసెనా? నీ వెటుంగవు? త్రాగి త్రేన్చితివి గాక!

హా, నా బిడ్డలపాలిఁటి యముండ వైతి గదరా? నీ కూట
వీక్షణములకు నాకె వెట పర్యోడినే? నా బాలు రెట్లు సహిం
చిరో? చివరకు నీ మాయపట్టు వదలి పడుచు వారెంత పరి
తపించిరో? హా, దైవమా! వారి భారమే మోయలేనంత
విశీర్ణములయ్యెనా నీ సుపర్ణములు?

ఈ దురంతమునకుఁ గారణమవు గాని కర్తవు గావా?
మా పాలిఁటి పాడుకర్మంబ వైతి వది చాలదా?

ఔరౌర, బిడ్డలఁజంపి సభందిరుగుట కాతల్లి గొడుక
వైతి గదరా?

దుష్పుత్రుం డనినంతఁ బొడుచుకొనివచ్చెనా? అంతరోష
ముగలాడ వీపాపంబున కేల యొడిఁగట్టితివి? నృశంసాధమా,
ఛీ, నీ మొగ మావలఁ ద్రిప్పుము. నీ తల్లి కీకథ నెఱింగింపు
ము. దాని ద్రోహము దానినిఁ గట్టి కుడువక పోదనుము.
ఇఁక నాకడపఁ దాటిన నమ్మిన వేయింతు. నా యెదుట
నిలువకు. వెడలి పొమ్ము.

నాయనలారా, తమ్ములకు మీకు నేటితో ఋణముదీరెనా?

శేషు— అమ్మా, ఆపత్తునఁ గ్రియ లరయందగునుగాని మాటలతో
నేమిపని? ఇంకను వారి ముఖంబులఁ జేట యెప్పటియట్లు
న్నది. చైతన్య మెట్లు వచ్చునో చూడవలె. ఏ దేవునికి మ్రొ
క్కుదువొ? మన కైత్యోపచారము లందుటలేదు.

కద్రు— నాయనా, ఏ దైవముం గొలుతము? ఏ దేవునికి మ్రొ
క్కులిడుదము? ఏ భూతనాథుండు మన కండ యయ్యెడు?
సూర్యతేజంబునఁ దప్తములైన వీరి మేను లావర్జన్యుని యను
గ్రహంబున నేమైనఁ దేఱునేమో? భో మేఘవాహన, అమృ
తవృష్టిలవం బొందు బఱపి పుత్రభిక్షం బిమ్మా. నాబోటి దీన
లఁ బ్రోచుటె గా నీ మేటిధర్మము? ముల్లోకంబులు నీ వఱ్ఱి

విస్ఫురణంబునసే గదా భద్రంబులై మనియెదు? నర సుర సిద్ధ సాధ్య కింపురుషులెల్ల నీ కరుణయగా వేచి యుందురు? స్వారాట్పురుషుండవు, సర్వలోకస్తుండ వగు నీ కీయార్తరక్షణం బవశ్యకర్తవ్యంబు. నిష్కారణంబుగ మడిసిన వారీబాలకులు. వీరు నిరపరాధులు. నీ కృప కెవ్విధమునవైనఁ బాత్రులు. నీ పుత్రులట్ల యని కావు మో కరుణాసాంద్రా మహేంద్రా! (అమృతవృష్టిబడును.)

(పద్మ కుముదులు లేతురు.)

ఇప్పుడు నాకుఁ బ్రభాతంబయ్యె. ఇది స్వప్నంబు గాదు గద?

ఎట్టి యాపదం బడితిరోయి తండ్రి. మీ పాటునకుఁ బొంగు వారలకు మీ యుజ్జీవమె కాళరాత్రి యయ్యెడు.

లెండు, లెండు, మెల్లగ లోనికిఁబోయి ఫలాహారంబైనఁ గొని పరుండుదురు గాక.

---

3 రంగము:— లీలాద్రి:— సుపర్ణుఁడు.

సుపర్ణుఁడు—(నిద్ర లేచి) ఏమి యీ చిత్రము? ఈ లీలాద్రి కడ నెట్లుంటి? ఇచటి కెట్లు వచ్చితి? ఆ భానుం డస్తమించెడినా? ఉదయించెడినా? అయ్యో, మాధ్యాహ్నికక్రియలం గూడ మరచుటకీ పెద్దనిద్దుర యెక్కడి నుండి వచ్చె? ఇంత దిగ్భ్రమయి దెట్లు గలిగె?

ఉదయమున లేచి మాయమ్మకుఁ జెప్పకయె యిలు వెడలితి. నాగులఁ గలసితి? తరువాత, నే-మి-యయ్యె? ఆ భానునిఁ బట్టనుంకించిన వారెవ్వరు? కాదు- కాదు. మా నాగులు భానుం దాఁకుదు మనిరి. నన్నుఁ గొంపొమ్మనిరి. గొంపోయితి. వారు సంతప్తులై క్రిందఁ బడిరి. దానికే, దానికే యీ యనర్థిప నన్ను భర్త్సించె.

సరి, సరి, నాతో నయ్యోనా? నా తల్లి గూడఁ దనకు ద్రోహం బొనర్చెనఁట! "దాని ద్రోహము జూసిన కట్టికుడుపునఁట" ఔరా, యిన్ని యనర్థక మాటలనియెనే! ఈ యవాచ్యములకు గత మేమైయుండును? నా తల్లి దనకేమి ద్రోహ మొనర్చెనో?

ఈ వేళనే గాదు. నన్నుఁ జూచినపు డెల్ల, నాతల్లి ప్రశంస వచ్చినపుడెల్ల నేలాకో యీమె భ్రూభంగంబులఁ జేయుచు మొగ మావలఁ ద్రిప్పుచుండె. ఏమో హృత్తాపంబు లనుకొను చుంటి. కాదు, కాదు. నన్ను దహించుట కీర్ష్యానలం బీమె యంతరంగమునఁ దాఁగియున్నది. ఇంతవఱకు మూర్ఖుఁడనై, వెఱ్ఱినై గ్రహింపఁజాలకుంటి. అచ్చపుఁ జీకటిం బడి యుంటి. నేఁడీ విస్ఫులింగముల జాడం బట్టి పోయెదగాక.

ఔరా, నాకీ బుద్ధిజాడ్య మెట్లు గలిగె? "పరేంగితజ్ఞానఫలాహి బుద్ధయః" యనునట్లు పరేంగితం బరయఁజాలని నాకీ బుద్ధిభ్రంశయం బెట్లు సంభవించె? పోనీ, యీకద్రువ క్రౌర్యము గ్రహింపఁజాలకుంటి. నాతల్లి దైన్య మదెట్లు దెలియకుండవలె? ఆమె ఖిన్నవదనంబుఁ గాంచెనో? నా మూర్ధాఘ్రాణము సేసి బాష్పకంఠయై గద్గదిత యగు పలుకుఁగనో? క్రీడోన్మత్తుఁడనై స్నేహబాల్యంబున వారల వీరలఁ బట్టుక దిరుగాడుచుంటినే గాని యొక్కనాఁడా మె యుత్సంగంబుననుండి 'తల్లీ నీ దుఃఖమేమి' యని యడుగనైతినే?

ఔరార, యింత స్తబ్ధుఁడ నైతి? ఇంత యచేతనత్వం బెట్లు గలిగె?

కలుగ కేమి? ఇప్పుడ గదా.

యా కద్రువ పరుషాతిపరుషంబుల నన్నుఁ జీఛీవిడిచెవా?
దాని కేమంటి? ఏమి సమాధాన మొసంగితి?

శ్రుతిసమ్మేళనము లేని తంత్రులపోల్కి నా హృదయ
నాళములు చిందఱ వందఱలాడెనే గాని యొక్క స్థాయిం
జేరకున్నవి గద? సంకల్పహీనుల కిటులనే యయ్యెడిఁగాఁబోలు

[నారదుఁడు- ప్రవేశము]

నార — అహో! కుమారా, నీవెకా మాకశ్యపుని వంశోద్ధార
కుఁడవు? సుపర్ణుఁడవఁట ?

సుప — స్వామీ, చిత్తము. నన్ను సుపర్ణుఁడందురు.

నార — కుశలమా - నీకును మీ తల్లికిని ?

సుప — భవదనుగ్రహంబునఁ గుశలము.

నార — ఓహో, మా యనుగ్రహంబుల కేమి? ఆ కద్రువ యనుగ్ర
హం బుండవలెఁగాక! అది యుండఁ జూచికొనుము. మీవారల
విడిచి నీ విచట నొంటిగ నుండ గతం బేమి? ఏదీ, యిటు
చూపుము. ఆ బొమలు ముడివడియున్న వేమి? మీ పెద్దమ్మ
ని న్నేమైన యనెనా? ఆహా! యట్లే యున్నదే? ఏమోయి
సుపర్ణా, ఇం కెన్ని నాళ్లు మీ యమ్మ కీ చుమ్మలు? కొడుకులు
సమర్థులైనఁ దలిదండ్రుల యిడుమలు వాయుట యెందైనఁ
గలయదిగాదే? బాలప్రాయమున నాటపాటలఁ దగిలియుంటివి
గాక, లోకము 'భళీ' యనునట్లు సకలవిద్యలం దేరి సముజ్జ్వ
లతేజుండవై, సుసాధ్వి యా తల్లి యట్లు సవతాలికి దాసియై
కుంది కృశించుచుండ నిసుమంతయేని చింత వంతలేక విలా
సాలసుండవై నీవిట్లు ద్రిమ్మరుచుంట తెప్పవాగునే? 'పురుషః
పురుషార్థవాన్'. ఇది యొక పౌరుషమా? ఈనీచాశ్రయం
బవం గాని గతులు లేవో? 'జీవనం మానమూలంహి'. ఇంత
మానవిస్మృతి నీ కెట్లు గలిగెనోయి కాశ్యపీ? ఇంత బుద్ధిజా
డ్యము నీ కెట్లేర్పడియె! కాదు, కాదు. నీ వంటి కుమా

రుప కిది వర్తనము గాదు. తామసింపక ముందు నీ వా తల్లి బంధమోక్షణం బొనర్పుము. ఆమె ఋణముఁ దీర్చికొనుము. అదియె మాకెల్లరకుం బ్రియము.

ఏకాంత సేవనంబునఁ గాదు. పోవుదము రమ్ము.

---

౪ రంగము—కద్రూమందిరోద్యానము.

వినత—మా యక్క యింద్రోత్సవముం జేయునఁట. దానికి వలయు సంస్కారణాదిక మంతయు నాపైఁ బెట్టె. నే నేమి చేయుదాన? సహజముగ నట్టి కల్పనలదెస బుద్ధి పోవనే పోవదయ్యె. అటులైన నీ దురవస్థం బడి యున్నమతిగూడఁ బోయె. గాలిలోని దీపమట్లు మనస్సునకు స్థైర్యమే గలుగదు. స్ఫురణ యింతకన్న లేదు. అట్లే యేదేని చేసితినో యామెకు దానం దప్పే తోఁచుచుండు. చేయకున్న నంతకంటెఁ దప్పగు. అసిధారావ్రతమైనది యీబ్రదుకు.

ఎవరికేని దాసులపై నొకనాఁటికిఁ గాకున్న నొకనాఁటికైన దయ గల్గుట కద్దు. నా పురాకృత మెట్టిదో నాఁటికి నాఁటికి మాయక్కకు నాపై వైరమే పెరుఁగుచున్నది. ఆమె తామసమును నే నెట్లు భరింతును? ఎన్నినాళ్ళు భరింతును? ఆమె నెట్లు మెప్పింతును?

పనిపాట లెవ్వియైన నే మఱక చేయుచుంటి. వినయవిధేయతలఁ బరగుచుంటి. నా బిడ్డనికన్నఁ దన బిడ్డల నెక్కుడు ముద్దుసేయుచుంటి. ఏమి చేసియు నామె పరుసముల నాపఁ జాలనైతి. నీ బిడ్డ లెంత బలవంతులే యను. నీద్రోహముల నిన్నె కట్టికుడుపు నను. నా బిడ్డలు బలవంతులై యేమి యపకార మొనర్చితి రనుకొందును! నే నేమి ద్రోహ మొనర్చితి ననుకొందును! ఎంత యోజించిన నేమియు నగుపడదయ్యె. చిత్తము

శూన్యమై యింత భారముగ నున్నదే! ప్రాణములు కంఠగతములగుచున్నవే!

హా పరమేశ్వరా, యీ వెతలు బాయు టెన్నటికోగద!

[ప్రవేశము— సుపర్ణుఁడు]

నాయనా, (మూర్ఛాభినయము సేయుచు) ఒక క్షణమైన నిలచిన చోట నిలువవేమోయి? నీవు గాకున్న నన్నిచటఁ బిలచువా రెవ్వరు? మాటలాడువా రెవ్వరు? ఎవరితో నే మని చెప్పుకొందును? ఎవ రాలకింతురు? ఈ పాపకర్మురాలి గర్భమునఁ బుట్టి నీవుగూడ బానిస వైతివిగదోయి తండ్రీ!

సుప— అమ్మా, పరుల పంచే చేయుటేల? బానిసల మగుటేల? మన కిచటఁ బ్రభు లెవ్వరు? మన మెవరికి దాసులము! మన వారిని పోయినఁ బోదము గాక. నీవు వగవఁ బని లేదు.

విన— తండ్రీ, మన కిచట నన్యులు మాత్ర మెవ్వరు? అన్యులు నాత్మీయులు మన కొక్కరే యైరి. ఎవరు ప్రభు లైనను గాకున్నను మనము దాసుల మగుట తప్పదు. నిర్భాగ్యురాలను నా కడుపునఁ బుట్టిన నీ కిదియ ప్రాప్తమయ్యె. నే నేమి చేయుదును?

సుప— అమ్మా, నీకు వగవఁ బని లేదంటిని. ఇపుడే కదలుము. ఏ దెస నైనఁ బోవుదము. మన నాపువా రెవ్వరు?

విన— ఆపువా రెవ్వ రందువా? నాయనా వేరనేల? మీ యమ్మపురాకృతమె కొండయై నిన్నాపును. తండ్రీ యిన్నాళ్ళీ రహస్యమును దాచితి గాని యిఁక దాఁపఁజాల. నే నిచట దాసిని. నీవు దాసీపుత్త్రుఁడవు. ఆ కద్రువ నా సపత్ని. మీ తండ్రి కశ్యపార్యుఁడు దపమునకు బోయిన యెడ మే మిరువురము పన్నిదము సలిపి నే నందోటువడి నాతోడునకు దాసినైతి. నిన్నుం గంటి.

సువ—అమ్మా, ఆమెకు దాసి వగుసంతటి పన్నిద మది యేమి?

విన—నాయనా, ఒకనాఁడు విహారమునకుం జనితిమి. ఉచ్చైశ్శ్రవం బంత దవ్వున మేయుచుండె. ఆమె చూచి 'యదె' యాతోఁక నల్లయనె. నేనుజూచి నల్లంగాదనక నల్ల లేదంటి.'ఉండిన నేమి త్తు' వనె. లేదని నా దేహమునే యామె కిత్తునంటి. ఆనాఁటికిఁ బొద్దుగ్రుంకెను దరి మఱునాఁడు డాసి చూచితిమి. ఆవాల మూలంబున నల్ల యొకటి చుట్టిన ట్లుండె. నాఁడు మొదలు నే నీయాడిగమున నుంటి.

సువ—ఆహా! ఇప్పుడంతయుఁ దెలిసె. ఈ యుదంత మెఱుంగక యిన్ని నాళ్ళీమోహపంజరమునఁ బడియుంటి. ఇఁక నుండ రాదు, ఇఁక నుండరాదు. అమ్మా, నీ వీ కర్మముం దెచ్చిపెట్టుకొంటివని కుందం బనిలేదు. నీవు నే వన నేమి? యావల్లోకము కర్మ వశము. కర్మయే దైవముండుం. కాని, తల్లీ, యిప్పు డీ దైవముతోఁ దలఁపడి ప్రాణములైనఁ గోల్పోవుదును గాని యీ దాస్యబంధమునఁ బడియుండ నోపను. ఈ నీచపుఁ బనులం జేయనోపను. ఈ యవమానముల భరింపనోపను.

ఈపాపిష్ఠాయమ్మ యాడిన మాటలు క్రూరనారాచములై నాహృదయమును భేదింపుచున్నవి. సుపర్ణుండను గాను దుష్పర్ణుండనఁట! తన బిడ్డలపాలిఁటి యముండనఁట! నా రూక్షవీక్షణములకుఁ దాను భయపడునఁట! ఎవ్వరి విషముఖ నన్నికాఱు లరచుటకు! సహవాసదోషముచేఁ దనబిడ్డల నరుదినము వెన్నడి మోచితిని గాని సమయింపనెంచినఁ దన గుంపునంత నొక్కపెట్టునఁ జీల్చి చెండాడ కుందునా!

విన—తండ్రీ! నిదానించుము. నీ వెన్నఁడింత యాగ్రహముం జెంది యెఱుఁగవే? నేఁ డేమి దాపరించె? ఆయమ నిన్నేల దూషించె? ఉన్నది యున్నట్లు చెప్పకుండిన నాయాన.

సుశ—నన్నా నాగులు పంతముఁబట్టి మిత్రమండలమునకుఁ గొని
పొమ్మనిరి. సగము దూరమైన నరుఁగకమునుపే తాపమున
నోర్వలేక క్రిందబడిరి. ఇదిచూచి నేనును వారి వెంట వచ్చి
వ్రాలితిని. దాని కా యమ్మ నే నేమో వారలఁ జెలకట్టి
చంపితినని, నేను నృశంసుండనని, నా మొగముఁ జూడఁబాప
మని కాళరాత్రియట్లు గర్జించె. లోకమర్యాదకు వెఱచితిని
గాక లేకున్న నా కద్రువ నీ నఖముఖములఁ గండలు దీసి
యుండును. కుత్సితులు, కృతఘ్ను లీ పాపులతో నా కేటి
పొత్తు? ఈ యధముల సేవ నా కేల? వీరి పాటి బలపౌరుషము
లెఱుంగనా? వీరి జవసత్త్వములె నాకుఁ గఱవయ్యెనా? అంగ
ణమున నిల్చి నా యీ ఱెక్క లార్చినం జాలు నీ కులమంత
యుఁ బటాపంచలై పోవదా? వీరి శస్త్రిఘంభాకనుం జూచి
జంకుదు ననుకొనిరి గాఁబోలు. 'మతిరేవ బలాద్గరీయసీ' యన్న
నాకడనున్నయవి దివ్యాస్త్రంబు లమోఘము లప్రతిహతములు.
కాలమునకుం గట్టువడితిఁ గాక నేఁడు నా కిఁకెట్లఁ బ్రభు
లెవ్వరు? నన్ను శాసించువా రెవ్వరు? నాకు నేన విభుఁ
డ, నేసర్వస్వతంత్రుఁడ, స్వరాట్పురుషుఁడ. నా మనోరాజ్యం
బరినిష్కంటకంబై యున్నది. స్వారాజ్యాధిపుండా పరమేశ్వ
రుండు దక్క నన్ను శాసించు వాఁ డీరేఁడు లోకంబుల నహి
నహి.

అహాహా! దాస్యపిశాచమా, ఏమఱి ధర్మువు దప్పినపుడే
వేళ మమ్మావహించితో నేఁటితో నీ యుచ్చాటనం బయ్యెడు!
శాంత, సుశీల, యమాయిక యగు నాతల్లియా, నీ క్రూర
లోభంబున కెరయయ్యె? నాఁడు నే నజ్ఞాంబున నుంటి. నాతల్లి
కే భారముఁగల్పించితి. ఇప్పుడీక నీ చేష్ట లుడుగుము. నీమా
యలఁ గట్టిపెట్టి నీ పెటు చొచ్చితో యటుల నే పొమ్ము.

అహో, కాద్రవేయులారా, నా తల్లి దురదృష్టంబున మీకు మీయమ్మకు దాసియయ్యె. మీరు మాకుఁబ్రభువులైరి. ఇప్పుడిఁక మీ కేక మైనదని యెఱుంగుదురా? మీ యమ్మ నాటిన విషబీజము వృక్షంబగుటఁ గాంచితిరా? అదిగో, యా పండిన ఫలములు గాలపురుషుఁడు మీకై మోయలేక మోయుచుఁ దెచ్చుచున్నాఁడు.

ఔరౌర, మీ తల్లి యాఁడువు; వివేకము చెడినఁ జెడుంగాక. ఈ విపరీతబుద్ధి మీకెట్లు జనించె? మీ తల్లి దుర్మార్గము నరికట్టు మానిసి మీలో నొక్కండైన లేఁడయ్యెనా? మీ తల్లి తరువాతఁ దల్లిగద! మీ యయ్యకు నిల్లాలు గద! మీపైఁ బ్రేమ నిండియుండుంగద! ఇట్టి నా తల్లిని మాయదాస్యంబునం బడఁద్రోసి, కుడువరాని క్లేశంబులఁ గుడిపిన కర్కోటకులరు మీ ఘోరపరిణామంబు లీ కన్నులపండువుగఁ జూచెదఁ గాక! భిన్నగర్భజనితులమయ్యు గాఢానురాగంబున మెలంగవలసినవారలకు మీకును నాకును జ్ఞాతివైరంబె రగిలె. సాధుల కోపం బిది. దీనిం జల్లార్చు పర్జన్యుం డిఁక లేఁడు. మీ యంతముఁ జూడక నిది శమింపదు.

తల్లీ, నాకు సెలవొసంగుము, పోయివచ్చెద.

విన—తండ్రీ, అతిసాహసంబున నాపదలు వొదలు. హృదితుతుండవైన నీ కీ యమర్షణంబు భావ్యంబ గాని దేనికైన వేగిరపడరాదు. అందులో వారు బలవంతులు. దర్పవంతులు. వారనేకులు. నీ వేకాంగివి. నీ సత్త్వలేశమె యత్యయ్యమగుంగాక. అయినను గార్యంబుపట్ల దేశకాలములఁ జూడవలె. ఉపాయంబు లరయవలె.

తండ్రీ, నీ యగ్రజుఁ డనూరుం డట్లయ్యె. నీవె కా నా

దాస్యభంజనక్షముఁడవు? నాఁ డాతఁడు చెప్పిన మాటయు నదియు. దానికే నిరీక్షించుచుంటి.

నీకును వారు చిన్ననాఁటఁ గోలె భ్రాతృస్నేహంబున నున్నవారు సామదానంబులఁ జెప్పిచూడుము. కాకున్నఁ జూతము. ఆర్తత్రాణపరాయణుండగా విష్ణుండె నీకుఁ దోడయ్యెడు!

---

౫ రంగము: సుపర్ణుఁడు

సుప— కంకణముం గట్టితి. ఆ సిటలాత్ముం డెత్తివచ్చిన నీ పట్టువిడ వరాదు. దాస్యాంబుధిం దరియించుటో దానం బడి మునుంగుటో రెండేగతులు. 'శుక్లకృష్ణేగతీ హ్యేతే'.

పోనీ, ఈ దాస్యం, బీ కింకరత్వం బేరికని హరింతు? ధర్మస్వరూపులా భూసురులకనియా? సురారాధ్యుండగా పరమేశ్వరునికనియా? ఈ రెండిఁటం గాక యిహంబున దాస్యం బనుచితంబ యగు. ఇఁకఁ గుటిలులు నహంకారులు దుర్మదాంధులీ విషముఖులకుఁ జేయు దాస్యం బనార్యము, అపౌరుషము, జుగుప్సావహంబునుం గాదె?

ఛీ! యీ యాచరణంబె దుష్టంబయ్యె. క్షణమే నియిట నిలువందగదు.

పోయి యా శేషు నడిగెద. అతఁడు వివేకి, ధర్మరతిగలఁ డండురు. అతని యుద్యోగంబునఁ గార్యసాఫల్యం బయ్యెనా, సరి; లేకున్న నిదె నాతొంత్రంబె యంతయు సాధించు.

ఈ మహాశైలము నఱుమాడి నుగ్గుఁ జేయు నా యీ వజ్రనఖం బొక్కటి చాలు. చిన్ననాటి నుండియు దీనిం బెంచి పెద్దఁ జేసితి. నేఁ డిది చరితార్థత నొందిన కొందు. కానిమ్ము.

౬. రంగము — కద్రూమందిరము. శేషుఁడు, తమ్ములు.

శేషు — తమ్ములారా, గతంగతమని యైనదేమో యైనది. ఇఁకనైన మన మాతృహిత మెఱుఁగఁగోరుట యనుచితము. మన యమ్మ యాగ్రహమునకు వెఱచి నాఁడె యామె దౌష్ట్యమును వారింపమైతిమి. నేఁ డది మన పాలిఁటి మృత్యుదేవత యయ్యె. ఆ రూక్ష వీక్షణములఁ జూచియే గద మొన్న నాయమ భయోద్విగ్నయై యేమేమో మతి చెడినట్లు మాటాడఁ దొడంగె.

ఆ సుపర్ణు నూరక శపించెఁగా! తన బిడ్డలపాలిఁటి యముం డనియెఁగా! ఆహా! ఆ మాటలు వినుచుండ దివ్యలోకమున 'తథాస్తు' అనినట్లు నా మనోవీధిం దోఁచె. ఆ సుపర్ణుం దూఱి నవి దూఱులు గావు, స్వకులసంహారప్రేరకంబు లగు మంత్రోచ్చారంబులు గాని. ఆ యక్షరాక్షరంబునను మన కుల సంక్షయబీజంబులె నాకుఁ బొడఁగట్టె. రోషావిష్టుఁడైన యా సుపర్ణుం దలఁచిన నాగుండియ లవియుచున్నవి. శమదమాది గుణసంపన్నుం డగుటఁ దామసము డించి లోలోన వగచెం గాక లేకున్న నా క్షణమె మనలను మన యమ్మను గ్రక్కునఁ గబళింపకుండునా? సాధుసంతాపం బూరక పోవదు. సుసాధ్వి యా వినతను వంచించి యామె హృదయసీమం బెట్టిన శోకాగ్ని యొక్కటి చాలునే మన కులప్రళయమునకు? దానికిఁ దోడుగ నీ విపక్షమారుతోద్ధతి యిది యేల? దానిం బ్రజ్వలింపఁ జేయుటకా?

అహో! యీ తల్లికి విపరీతబుద్ధి యేల జనించె? ఇది వారించువా రెవ్వరు? తమ్ములారా, నేఁ జెప్పవచ్చిన దిది. ఆ గరుడునితోడి వైరము మనకు వలదు. దాన మనకు హాని వాటిల్లు. తప్పదు. అతని సత్త్వ మజయ్యము. అతని ధాటికో

ర్పువా రీభూమింగాని లేరు. మన తండ్రి తపః ఫలంబునాఁ గలిగినవాఁ డాతఁడు. తద్దారుణజ్వాల లెగసినచో మనలనుఁ గాల్చి నిలువున నీఱుఁ జేయకుండునా! ఆజనమేజయుండు వ్రేల్చు హోమకుండంబులక న్నేమికని ?

బలవంతునితోడి పగ బలహీనుల కంతమె గాదె? ఇఁక నాతఁడు మనపజ్జ నుండెనో యతని రక్ష మన కంగరక్షయగు. అతని స్నేహంబున మన తేజం బఖండమై వెలుంగు. ఇరువుర మేకమతిం జరించిన నీముల్లోకంబుల మన కెదురాడు వా రుండరు. మన కెద్దియు నసాధ్యం బుండదు. ఆమహేంద్రు నోర్చి యమృతకలశంబె గొని తెమ్మని నను దేఁగల తేకువ గలవాఁ డామహాపుంత్రాత్మకుఁడు.

[కర్కోటకుఁడు తల్లికిఁ జెప్పఁబోవును.]

పోనీ, యాతఁ డెవ్వఁడో పరుఁ డనుకొందమా? ఆత్మీయులలో నాత్మీయుఁడగు ననుజుండుగదా. మన తల్లి కీతఁ డట్టివాఁడైనఁ గావచ్చుఁ గాని మన తండ్రి కాతఁడు, మన మొక్కరూప యగుదుము గదా. ఆయన కీ వృత్తాంబంతయుఁ దెలసిన నెంతకుందునో?

కావున నెప్పట్టుననైన మన కీతనితోడి వైరం బకార్యంబ యగు. [కర్కోటకుఁడు-ప్రవేశము]

ఆతల్లి కొడుకుల రక్షించినదియే మనకు రక్ష, వారల శిక్షించినదియే మనకు శిక్ష యని నామతము. వారల నిప్పుడఁ జెఱలం బాపుదము. వానిం దమ్మునిగను మనలో నొక్కనిగను భావింతము. వాని ప్రాపుంగొని పదినూఱేడులు బ్రతికిపోవుదము. లేకున్న మనకు మరణమే ధ్రువము.

కర్కో— సోదరులారా, అగ్రజుని మాటలు మీరంద ఱాలకించితిరి గదా. పరు లెట్టివారైనఁ గానిండు. మనలను మనము ధిగనా

డుకొనుట హితమని నాకనిపించుట లేదు. ఒరులగుణముల
భూషించినంత మన మధికుల మేనాటికిం గాఁలేము. ఎవరి
గుణదోషములు, ధర్మాధర్మంబులు వారివి.

ఆ తల్లికొడుకులఁ జెఱలం బెట్టిన వారెవ్వరు, వారి పురా
కృతము గాక? ఆ యమ్మ కాబుద్ధి పుట్టె; యది యట్లయ్యె.

ఇప్పు డాకొడుకంత బలవంతుండే యైన నీకేఁగావలసిన
దేమి? తల్లి చెఱం బాపు; తన చెఱం బాపుకొను. వలదను వా
రెవ్వరు?

నన్నాతఁడు చంపునను భయము నాకావంతయైన లేదు.
ఈ ప్రాణంబు లేఁదెచ్చినవిగావు; ఏ నిచ్చునవి గావు. బలవం
తుం డెవ్వఁడో వాఁడె వర్ధిలఁగలాఁడు. వర్ధిలందగువాఁడు. నా
కదియ ధ్రువము. (నిష్క్రమణము.)

తక్ష—సోదరులారా, మన యగ్రజుండు ననుజుండు నొక్కొక్క
రొక్కొక్క ధ్రువముం బట్టిరి. అన్యలోకాశ్రయంబునం గాని
వ్యవహారంబు గానోపదు.

ఆ సుపర్ణుండు బలవంతుఁడని, సంకల్పించిన, మనసందఱ
నొక్కుమ్మడి మడియించునని మాయన్న యనుచుండె. బలవం
తుండైనంతల కది గాదు గార్యము. బలవంతుం డెప్పట్టున బల
హీనులఁ గావవలెఁ గాపాడవలెఁ గాక.

[కర్కోటకుఁడు — ప్రవేశము]

ఏదీ, తానెయనిన ట్లాబలవంతునిం బోయి, యామహేంద్రుని
నోర్చి, యాతనిగుప్తినున్న యమృతకలశముం గొనితెచ్చి మా
కిమ్మనుము. బలహీనుల మగుట సత్యము. మాకీ యుపకార
లేశంబున వాని కజరామరంబైన యశంబె చేకూరు. సంది
యము లేదు. తల్లి దాస్యంబు వాయు. అంతవాని కిది యొక
పనిగాదు.

పద్మ—సాధు, సాధు.

కర్కో—నాకు మాయమ్మకు నదియే సమ్మతము.

బిల్వ—మాకందఱకు సమ్మతము.

[దౌవారికుఁడు-ప్రవేశము.]

దౌ—దేవర దర్శనార్థ మాసుపర్ణుఁడు వచ్చియున్నాఁడు.

శేష—అహాహా, ఆడఁబోయిన తీర్థ మెదురైన ట్లాతఁడె వచ్చెనా? రా, రమ్మనుము.

తమ్ములారా, మీయభిమతం బెఱిఁగించెద. అతఁ డియ్యకొనిన నిఁకఁ బ్రత్యాఖ్యానంబులతోఁ బనిలేదు.

[సుపర్ణుఁడు-ప్రవేశము.]

సుప—భ్రాతృవరులకు నమస్కారము.

శేష—స్వస్త్యస్తు. తమ్ముఁడా, సుపర్ణా, ఆసీనుండ వగుము. ఏమి, త్వరిత గతిం జనుదెంచినటు లున్నది? గత మేమి?

సుప—అన్నలారా, మాతల్లి యపరాధంబునకు మే మిన్నినాళ్లు మీ దాస్యం బొనర్చితిమి. తప్పులే యొప్పులేఁ జేసితిమి. ఇప్పు డిఁకఁ దరణోపాయం బెద్దియైన గలదో లేదో యానతిండు.

ఈ పారతంత్ర్యం బే నోర్వలను. నా ప్రాణంబులనైన మీ యరచేతం బెట్టి దాసిం బాపుకొనియెదఁ గాక. మీయభిమతంబు సెలవిండు.

తక్ష—సుపర్ణా, దైవయోగంబున మే మిచ్చనది నీ వడుగునదియు నొక్కటి యయ్యె. మీ దాస్యంబు వాపుకొనుట మాకెల్లరకు సమ్మతంబ. అందు కావంతయేని యాక్షేపంబు లేదు.

అయిన నీ పటులభుజాబలుండవు. నీ జవసత్త్వంబులు మాకు లేవు. మాకొక్క చిన్నకోరిక గలదు. దానిం దీర్చి మమ్ముఁ

కృతార్థులుగఁ జేసి నీవును కృతార్థుండవు గమ్ము. నీవంటివాని కది యొక్క లెక్కగాదు.

సుప—అన్నలారా, ఈ వ్యవహారంబున నాప్రాణంబులె యొడ్డితిని గదా? మీ కింకను శంకయేల? మీ కోర్కెలఁ దాఁచక చెప్పుఁడు. నాశక్తిసామర్థ్యంబు లన్నిట యతించెద. ఆ విష్ణుని సాహాయ్యంబున సకలము సాధ్యం బయ్యెడు.

శేషు—తమ్ముఁడా నీసాహసంబునకు నా మనం బెంతేనియలరుచున్నది. నీవును నా యనుజులలో నొక్కండవు. నీవు మాకే ప్రియంబొనఁగూర్పుము. నీకును మాకును సఖ్యం బయ్యెడు. కావ్యపు లోకకర్త రనిన నా మహేంద్రుండె గద్దియపై వడంకు.

నాఁ డనినట్లు, నీ వప్పు డాతని యమృత కలశంబుఁ గొని తెమ్ము, మా కిమ్ము. ఇదియె మా యభీష్టము. దీన మీ దాస్యంబు వాయు. నీ కిది లీలామాత్రంబె గాని శ్రమంబుగాదు.

సుప—ఇదె మీ యాజ్ఞ శిరసావహించితి. పోయివచ్చెద.

అందఱు—స్వస్త్యస్తు. స్వస్త్యస్తు, స్వస్త్యస్తు. (నిష్క్రమణము.)

---

౭ రంగము—కద్రూ మందిరము.

వినత.

వినత—అయ్యో, అతిరోషము గలవాఁడీ సుపర్ణుఁడు. ఆ నాగుల కడకుఁ జనె. దాస్యము వాపుమనిన వా రేమందురో? దానికి నేఁ జేయుదునో, దాన నేమి ముప్పువాటిల్లునో గద! ఉన్నది యుండగా నుపరి యీ కలహ మొక్కటి గొనితెచ్చుకొనుట యయ్యెనే? ఏమి సేయుదును?

వలదని వారించిన నతఁ డేమనియెడి వాఁడో? వారలఁదన మూఁపునఁ బెట్టికొని మోయుచుండినచో వారెట్లైన మా కేమి? ఒక పంచెను జిని యొక పంచెను బడియుందుముగదా?

బంధమోక్షములకు మనంబె కారణంబని నా యన్నయుఁ జెప్పనైనఁ జెప్పనైతినే? తన మనోరాజ్యంబునఁ దాను గాక

ప్రభు లెవ్వరు? ఆ తల్లి యనిన మాటలకే నిలువున నీఱగు
చుండెనే? నేను వారు దర్పంబున నేమి యుల్లసనము లాడుదురో?
ఏమి యనిష్టంబు లగునోగద? హా కృపానిధీ, హాదీనబంధూ,
హా ఆర్తశరణ్యా! రావే నాసువర్ణుం గావవే.

[సువర్ణుడు-ప్రవేశము.]

సువ—అమ్మా, ఆ నాగుల దన్పితి. ఆ యమ్మ పణంబు చెల్లె. మన దాస్యంబు వాసె.

ఇదె పోయి యా మహేంద్రు నడిగి వాని యమృతభాండం బానాగుల కర్పించెద. వారల మెప్పించెద. నీ యాశీస్సులం దలనిడికొని పోయెద, సెలవిమ్మా.

విన—(కౌఁగిలించుకొని) తండ్రీ వారిం బ్రసన్నులం జేసితివా? వారు ప్రసన్నులైరా? ఆ తల్లియు యియ్యకొనెనా?

ఆ పురుహూతు నమృతకలశం బెట్లు దెత్తువోయి? తండ్రీ! సాహసంబు వీడవలదు సుమా. దాన సర్వకార్యంబులు సిద్ధించు. అందఱిలో నా దివ్యులు సామర్థ్యయుతులు. దాన సాధ్యులైన ట్లన్యంబునం గారు. ముమ్మాటికి నమ్ముము. నీ పథంబు శివం బయ్యెడు. ఆ మరుత్తులె నీకుఁ బ్రత్యంగరక్ష నొసంగెడు.

నీ పితృదేవుం డాకశ్యపార్యుఁడు. బ్రహ్మేంద్రాదులకు నలవి గాని తపంబునం దగిలి యున్నవాఁడు. తండ్రీ యట్టి నీజనకునికి మదిం బ్రణామంబు సేయుము. ఆ తపోబలంబె నీకుఁ దోడ య్యెడు. ఆ రక్షయె నీకుఁ జాలు.

సువ—తల్లీ నీ యా ప్రవచనంబులె నన్నాప్తకాముం జేసినవి. హృది నుత్సాహం బతిమాత్రం బగుచున్నది. ఒకపరి యీ గగన తలం బంటఁ బారినఁ గాని యీ పక్షంబుల కొంతు దీరదు.
పోయి వచ్చెద. (నమస్కరించును.)

విన—(మూర్ధాఘ్రాణము చేసి) లాభస్తేషాం జయస్తేషాం కుత స్తేషాం
పరాభవః! యేషా మిందీవరశ్యామో హృదయస్థో జనార్దనః॥

అమృతహరణము

తురీయాంకము

౧ రంగము-నిషాదద్వీపము-విప్రుఁడు, నిషాది.

విప్ర—అమ్మయ్యా, అమ్మయ్యా, నాతల్లి కడుపు చలవో, నాయాలిపుస్తె బలమో, లేకుంటే వీళ్ళంతా చేసిన పుణ్యమోగాని బతికి బయటపడ్డాను. నేను ముందు, ఇది వెనక-యిది మామనిషే లెండి, సందేహ మక్కర లేదు-నేను ముందు, ఇది వెనక వస్తూ ఉన్నాము. అయితే, పోనీ, మే మొక్కళ్ళమా? మహాజనం గాని? జనమంటే జనమా? ఇసక వేస్తే రాలకుండా మాలం కల్లోని వాళ్ళంధరూ, నిషాదగణం, ముగ్గురా, నలుగురా, రావణాబలగంగాని? పోనీ, జన్మకల్ల శివరాత్రన్నారు. ఆకైలాస మెట్లాగూ చూసేది లేనే లేదు, యీకైలాసమైనా చూతామని బయలుదేరాము. పోతుంటే, మాయిది యిదిగో అన్నదో, లేదో, తిరిగి చూసేటప్పటికే నాకండ్లు మూసుకొని పోయినయి. చిమ్మచీకటి అంతా గుహాకారము, అంతలో అంతచీకటి అదెట్లావచ్చిందో? అమావాస్య అంధకారంలో అద్దినట్లుగ పడుంతుదేదగద దీని అందము, అదిగూడ అగుపడలేదంటే! దీనికి తోడ సముద్రపుహోరు: ఏమిమోత, ఏమిమోత? ఆదేవతలోవంక, ఆ గాతనుగోవంకపట్టి విన్నంట తఱిచిన్నాండైన ఆసముద్రంలో అంత హాహారు పుట్టిందో లేదో? చెవులు దిమ్మెసి పోయినయ్యంటే! అదేమో మిడతపోటనుకున్నాను. కానిఅంతలో నాకాళ్ళ కింద భూమి జాఱిపోయి నట్టైంది. తల్లక్రిందుగా ఏదో సొరంగంలో బడిపోతున్నట్లుంది. ఎంతలోతు కుంపోతిమో నేం జెప్పలేను. నే నొక్కడినా? ఆ మహా బిలం

లోబడుతుంటే నాకెవ్వరు అగుపడలేదు గాని ఆ అగాధంలో బడుతుంటే, మా రాజుగారి కొడుకు పెండ్లిలో దొడ్డి సంభావననాడు పదివేల మంది బ్రాహ్మణ్యంలో తోసుకొని దొర్లాడినట్టే ఉన్నది. అందరూ ఊరికె దిగిపోతున్నామట, కొంత దూరంపోయిపోయి ఒకచోట నేలకొక్కన్నానట. ముందుకు రాను; వెనుకకుపోను. ప్రాణం ఉక్కిరి బిక్కిరైంది ఇంకేమన్నట్టైంది. "మొర్రో" బ్రహ్మదేవుడా అని అరిచానట. అరవబోతే గొంతు రాదు. అయితే ఆ ఒక్కకేకకే అల్లవైకుంఠపురంలో ఆ మణుల మేడలో ఆమూలగదిలో తనపెండ్లముతో ఏదో మాటామాటా వచ్చిపోట్లాడి పొందుజేసుకొని, ఒళ్లు తెలియకుండ భల్లూకం వలె బడి నిద్రపోతుఉన్న ఆ విష్ణుమూర్తి చెవులో జేఘంట కొట్టినట్టు వినబడి, ఆయన అట్టెఅదరిపడి, అత్తయ్యో, ఎవని లేచాడు గబాలు అప్పటికప్పుడే నేను 'రైం' యని పైకి బోవటం ప్రక్కకు దిరుగటం మళ్ళి అమృతకుపులోనుంచి అవతరించేటం, ఇన్నీఅయి. భూమిమీద రెండుకాళ్లుపెట్టి నిలబడ్డానో లేదో కొండంత తుండమేదో నిమురటానికి మొదలు పెట్టింది. దయ్యమనేదా, భూతమనేదా! నేనొక్కణ్ణేమిచేయటానికి తోచలేదు. నోరుకట్టుకపో యింది. మాటపడిగి పోయింది. కండ్లుపెట్టుకొని అటు ఇటు చూశాను. ఇది జ్ఞాపకమువచ్చింది. అయ్యో నాగమ్మ, అయ్యోనాగమ్మ, పెకలించుకొని పేరుబెట్టి పిలిచాను. కొండ మారుమ్రోగి పల్లవించింది, 'ఓయ్' అంటే 'ఓయ్' అన్నది. ఇట్లాచూస్తునగదాయిది.

సంతోషం పట్టలేక పోయినాను. అయితే పేదబావణ్ణి. ఏమిస్తే నాఋణం దీర్చుకోగలను. ఏమిస్తే నావరాల్లచ్చిని విడిచిపెట్టుంది ఆ బ్రహ్మరాక్షసి? బొడ్డులో మాటముట్టుకోకుండనే

చిన్ననాటి ఆశీర్వచనపు ముక్క సమయానికే, జ్ఞాపకం వచ్చి దానినే వెవకకు ముందుకు మూడుపాదులు రువ్వ పెట్టాను. ఇంకేం జెప్పేది? ఆకొండంత ఆకారం అట్టె కదిలి. అట్టె కదిలి అంతరిక్షం బట్టింది. ఇట్టె చూస్తుండగద బ్రహ్మాండమైన పక్షి. వల్లమాలిన ఱెక్కలు, ఆకాశమంత పొడుగు కాళ్ళు. ఏలోకము నుండి యేలోకానికి బోతున్నదో? ఈభూమిని బంతి తన్నుకొ పోయినట్టు దన్నుకొపోతే దిక్కేమ్మా రనుకున్నాను.

ఓ యబ్బ, ఆపక్షిని దలుచుకుంటే నాకండ్లు గిఱ్ఱున దిరిగి పోతున్నవి. నాబుఱ్ఱ సోలి పోతున్నది! ఓసీ, ఓసీ,రా, నన్ను పట్టుకో, పట్టుకో.

నిషా—నన్నెవరు పట్టుకుంటారు?

బ్రా—సిన్నివ్వారైన బట్టుకుంటేనా ఎఱుగరు? ముసలవాణ్ణను కొన్నారా? ఆకాలపువాణ్ణి, ఈకాలపువాణ్ణిగాను. ముగ్గురు పడుచువాండ్లకు జవాబు చెపుతాను, చూడండి. ఉండు, ముందు కుండు.

౨ రంగము.—కణ్వాశ్రమము.

(కణ్వుండు ఫలాహారము౦గొనఁబోవు చునాత్మనివేదన మునఁ గన్నులు మూసికొని యుండును.

ప్రవేశము సుపర్ణుఁడు.—కణ్వుండు గన్నులు దెఱచి,)

కణ్వ—కుమారా, స్వర్ణవర్ణంబులుగల నీ వెవ్వరవు? నీ విట్లేల వచ్చితివి?

సుప— తండ్రీ, అస్మజ్జనని దాస్యనిర్మోచనార్థం బురగుల కమృతంబుఁ దేర నరుగుచున్న వాఁడ. నిషాదఖాదంబున నా కాఁకలి బోవకున్న యది నా కాహారంబుఁ బ్రసాదింప వేఁడెద.

కణ్వ—ఆహా యిపుడు తలఁతయు వ్యతిక్రాంతంబయ్యె. మీ యమ్మ దాసి యయ్యెనా? విధి మహాబలవాన్. కుమారా, నీ యుద్యోగం

బు విడువకు. ధైర్యంబున ధర్మంబున సకలకార్యంబులు సిద్ధించు. పౌరుషంబున సిద్ధియు నసాధ్యంబు లేదు.

(తనచేతిలోని ఫలము నొసంగి)

సుప్రతీకవిభావసు లిరువురు సోదరులు పితృధనంబునకై కలహించి యన్యోన్యశాపంబులఁ గజకచ్ఛపరూపంబుల నొంది, సరోవరవిపినంబుల నుండి నిత్యంబు నొండొంటితోడఁ బెనఁగి పోరుచుండు. అవి నీ కాహారంబగు, నరుగుము. కార్యసిద్ధి యయ్యెడు.

సుప—(నమస్కరించును)

కద్రు—శివమస్తు. (సుపర్ణుఁడు నిష్క్రమణము)

తొల్లి నేఁ బుత్రార్థినై దేవముని గణంబుల సహాయముం బడసి పుత్రికామేష్టి సేయు వాఁడనై యింద్రుఁడు దన బలంబున కుందగిన యిధ్మభారంబు మోసికొని యాశ్రమంబున వచ్చు వాఁడై యల్పకుశపలాశంబుల మోచికొని వడవడవడంకుచు వచ్చు వారి నల్పబలుల, నంగుష్ఠప్రమాణదేహుల ననవరతోపవాసకృశీభూతశరీరుల వాలఖిల్యులం జూచి నగియె. దాని కమ్మునులు సిగ్గువడి గనలి నీకన్న శతగుణసత్వుండైన పుత్రుండా కశ్యపున కుద్భవించెడు మనిరి.

ఆ యుదంతం బెఱింగి యతఁడు నా పాలికిం జని నన్నడిగిన నేను వారిం బ్రార్థించి ప్రసన్నయుక్తుండగు నతఁడే యింద్రుండగునని వారల నొప్పించి వాని యింద్రత్వంబే కాధిష్ఠితంబు చేసితి. ఇఁక నాముని వచనం బమోఘంబుగావున నా పుత్రుండు పక్షికులంబున కింద్రుండయ్యె.

సుప—(ఆకాశమునుండి) భోస్తాత, నీ యనుజ్ఞం గొని గజకచ్ఛపంబులఁ గరములం బట్టి యయ్యాలంబతీర్థంబునకుం బోయితి. అందు రోహిణంబను యపాదపోత్తమంబు నన్ను సంభావించి తదీ

యశాఖపైనుండి యగ్గజకూర్మంబుల భక్షించి పొమ్మనియె. అట్లు చేయుదు నని యమ్మహాశాఖపై నూఁద నమకట్టియందుఁ బాదంబులు వెట్టుడు నాశాఖ విరిగి దిక్కులుభేదిల్లె. అమ్మహాశాఖ నవలంబించి తలక్రిందై తపంబుసేయుచున్న వారి వాలఖిల్యమహామునిగణంబులు భూమిపయిం బడిన నిమ్మునులకు బాధ యగునని దానిం గఱచికొని గజకచ్ఛపంబులఁ గరంబుల నిఱికికొని గగనంబునం బఱచితి. వాఁ కూడ నిమ్మగు ప్రదేశం బెందును గానక యిచ్చటికి మగుడ నేతెంచువాఁడ. కార్యం బెఱింగింపుము.

కశ్య—ఏమిచిత్రము! భోః తాపసోత్తములారా, ఇగ్గరుడుండు భువనైకహితసమారంభుఁడు, సత్యసమన్వితుఁడు. మీకు బాధ యగునని యిత్తరుశాఖ విడువనేరకున్నవాఁడు. వీనిం గరుణించి మీరొండుఁగడ కరుగుఁడు. దయసేయుఁడు.

(వాలఖిల్యులు విడచిపోవుట)

కశ్య—కుమారా, హిమశైలంబున నిష్పురుషనగంబు గలదు. అచ్చో నీ ద్రుమశాఖ విడువుము. అది యమానుషము నగమ్యము నగు. అట గజకూర్మంబుల భక్షించి యొకింత విశ్రమించి కుశలుండవై చనుము.

సుప—తండ్రీ, నీయాజ్ఞంగొని పోవుచున్నవాఁడ.

3 రంగము: ఇంద్రసభ (ఇంద్రుఁడు, బృహస్పతి)

ఇం—గురువర్యా, ఇదేమి? ఇట్టి మహోత్పాతంబులకు నిమిత్తం బేమి? (వజ్రప్రసారణముఁ జేయును)

బృ—ఇంద్రా, బ్రహ్మణ్యుఁడా కశ్యపప్రజాపతి బ్రహ్మవరమునఁ దనపత్నియగు వినతయందు సుపర్ణుం డనువానిం గనియె. అయ్యనఘుండు వాలఖిల్యుల కృపాపాత్రుండై పక్షిలోకంబునకు రాజయ్యె, అతఁడిప్పు డుదధిలో నున్న యత్యుగ్రనిషాదుల

ఱిమ్రింగి గజకచ్ఛపంబుల గాహీణశాఖతో నెత్తికొని వాయు
వేగంబున సింగిం బఱిపుచుఁ దన తల్లి వినత దాస్యంబు వాపఁ
దీక్షంబూని నీకడ నమృతంబుఁ గొంపోవ నేతెంచెను.

కామరూపి, కామగమనుండు దాతఁడు. నీకు నసాధ్యుండు గా
డొప్పు. అతని మాహాత్మ్యంబు నివ్వు నెఱుంగనిది గాదు.

విహగేంద్రుం డానుపర్ణుఁ డిప్పు డమృతహరణార్థం బరుగు
దెంచుటఁ జేసి స్వర్గలోకంబున మహోత్పాతంబులు పుట్టె.
కర్తవ్యం బూహించుమది.

ఇం— ద్వారికా, అమృతరక్షకులం బిలువుము.

దా— స్వామీ, చిత్తము.

ఇం— ఆచార్యా, దండదానంబులఁ జూడ నిశ్చయించితి. వాని శౌర్య
రస మొకింతయైన రుచిఁజూడక మా యమృతరసం బీనొల్లను.

(ప్రవేశము అమృతరక్షకులు)

అమృతరక్షకులారా, పక్షీంద్రుండట, మనపై వచ్చుచున్న
వాఁడు, మీ రప్రమత్తులై యతిప్రయత్నంబున నమృతంబు
రక్షించుకొని యుండునది.

అమృ— మహాప్రసాదము. (అందఱు నిష్క్రమింతురు)

౪ రంగము-అమృతస్థానము, అమృతరక్షకులతో యుద్ధము.

(తెరలో)

సుప— రేరే అమృతరక్షకులారా, మీ ప్రాణంబులపై నాస గలదేని
మీ మీ స్థానంబులఁ దొలఁగి నిలచుఁడీ.

అమృ— ఆరే పక్షిరాజా, నీప్రాణంబులపై నాస వదలితేని మమ్ముం
జెనకఁ జూచుము. లేదేని నా దెసం జూడకయె పొమ్ము. ఆమ
హేంద్రు నరిగాపుల మాకు నెఱుంగవో?

సుప— ఓహో, మహేంద్రుఁడా. నాతఁడె వచ్చి తలపడుఁగాక. నా
రాకైన నీయమృతకలశం బే హరింతు.

అమృ—సరి, యీ శత్రుహతిం గాంచికొనుము. చూచితిము.

సుప—ఇం కేమి చూచెదురా, బాలిశ! ఇదిగో నీ యొక్క శస్త్రంబు నకుఁ బదిశస్త్రంబు లెదురయ్యెడు. నీ పరివారముతోఁ గూడ నిం కేలోకంబునకైనఁ బొమ్ము.

అమృ—(అందఱు) హా, హా, హా.

(అమృతరక్షకుఁ డొక్కఁడు బరువెత్తుచుండఁ గొందఱు తెద రగుదురు. వారలతో)

అమృ—అమృతరక్షకు లందఱు హత మగుచున్నారు. ఆదిత్యులకుఁ బోయి చెప్పెద. వేఁజెనుఁడు, వేఁజెనుఁడు. (ఎవరైన వారు పరువెత్తుదురు.)

౫ రంగము—ఆదిత్యులతో యుద్ధము.

(తెరలో)

ఆదిత్యులు—ఓరోరీ ద్విజాధమ, దివిజులతోడి భండనంబునకె సమకట్టితి వఁటరా? చూడుము. అస్మచ్చండాతపంబు సోకునఁ బిడికెఁడు బూడిదవై రాలంగలవు.

సుప—అహో, ఆదిత్యులారా, వృథాడంబరములఁ బోకుఁడు. మీ తోడి భండనంబునకె వచ్చితి. ఏది, మీచండత్వంబుల నిండారఁ జూచిపోయెదఁ గాక. మీసాధ్యులు సాధ్యులై రిగా? మీవసురుద్రు లేదిక్కులం బట్టి పోయిరో, వింటిరా? మిమ్ము నాయపరదిక్కుం జేరఁ బంపెద, రండు.

(తేజమంతయుఁ నపరదిశం జేనును)

అమృ—(రభసముగఁ బోవుచు నెదురైన ధావుకుని) ధావుక, చూచితివా, యీ ద్వాదశాదిత్యులుగూడ నవశులై యపరాంబుధిఁ బడఁ బోవుచున్నారు. దిక్పాలకు లిప్పుడ యరుగుచుం

చిరి. వారి గతి యేమగునో యేరి కెఱుక? రాజున కెఱింగించి వచ్చెద. నీవు చెచ్చెరఁ బొమ్ము.

---

౬. రంగము-దిక్పాలకులతో యుద్ధము.

(తెరలో)

నుక—భో, భో, దిక్పాలకులారా, మీ రాజభక్తిం జూపుటకా? వేవేగ రండు. కాలహరణంబున మా నాగులు గోపింతురు. వారి కీయఖిజిల్లగన్నంబున కమృతభాండం బెత్తియిత్తు నని శపధంబుఁ జేసితి. ఒక్క గడియ యేని దడవు సేయరాదు. రండు రండు.

దిక్పా—రే, రే వాచాట, శ్రే, తస్కరాధమ! మా యమృతంబె హరియింతునని బాసఁ జేసితి వఁటరా? భళి! భళీ! నీ సాహసంబున కెంతయు సంతసం బయ్యె, పో. ఇఁక నీ ధూర్తత్వంబున కెగా బహుమానం బపేక్షించెదు?

ఇదిగో, నీ పక్షంబుల భారవిక్షేపంబు వాపి, నీ కూరిరన ఖంబుల ఖరత్వంబు వోనాడి, నీ యఖండతుండప్రకాండంబు దుత్తునియలు సేసి, నీ యంతస్సత్వంబుఁ బట్టి పైకి రానీని నీ స్థూలదేహంబుఁ గీలు కీ లెడలించి, నీ ఘోరసంసారతాపత్రయం బంతయు నంత మొందించి, యనంతము, నవికారము నఖండము, నఖిలాఖిలంబు నగు పరమస్వాస్థ్యం బిదిగో యిప్పుడే చూఱకొందువు, రా. ఆయమృతకుంభంబు జోడ నీ కేల? ఆ పొంతం బోకు మీ రో రీ మర్మదాంధ, మఱలుము, మఱలుము. (దెబ్బఁదిని-హా మహేంద్ర, హా మహేంద్ర, హా.)

(ప్రవేశము అమృతరక్షకుఁడు)

అమృ—హా, హా, ఆ దిక్పాలురె పలాయితు లగుచున్నారు. ఇఁక దిక్కెవ్వ రా మహేంద్రునకు దక్క? మొఱవెట్టెదఁగాక!
(లోపల హాహాకారములు.)

---

౭ రంగము:- ఇంద్రసభ

[ఇంద్రుఁడు-సభ్యులు.]

అమృ—స్వామీ, దేవర యుత్థానంబున కవసరంబయ్యె. ఆ ద్విజేంద్రుని సముజ్జృంభణం బేమని వర్ణింతు? అతనిరాకయే మృత్యువు రాక యయ్యె. మన దిక్పాలకులె పరాభవంబునం దిరోభూతులైరి

ఇం—ఎట్లెట్లు?

అమృ—ఆ శ్వసనుం డాతని పక్షావకాశంబులం జిక్కి మసలఁజాలఁడయ్యె. ఆ యనలుం డాతని దృక్కీలంబులకె దూలి పోయెం. ఆ వరుణుం డాతని తుండబిలంబునం బడి వెడలలేఁడయ్యె. కాని వీరల నెట్లెట్లో యాతఁడు ప్రాణంబులతో మాత్రము విడిచె. ఆ యాదిత్యుల నాయాశ్వినేయులఁదిరిగి చూడకుండఁ బాఱఁబోరె. ఇఁక నాసిద్ధులు సాధ్యులు యక్షరక్షోనివహంబు లేమైరో, యెందుఁ జొచ్చిరో కూడ నెఱుంగ రాదు.

స్వామీ, ప్రళయకాలరుద్రుండు వోలె దుర్నిరీక్ష్యుండై యున్నవాఁ డాతఁడు.

ఇట్లు నిర్జరాధీశుల నెల్ల నిర్జించి యూర్జితుండై యమృతస్థానంబున కరిగె. దానిం బరివేష్టించి ఘోరసమీరప్రేరితంబై దుర్వారశిఖాజిహ్వల నంబరంబు నాస్వాదించుచున్న యనలంబుం గని తత్క్షణంబ సకలనదీజలంబుల నెల్లఁ బుక్కిలించుకొని వచ్చి యయ్యనలంబు నారంజెల్లె. తీక్ష్ణాతితీక్ష్ణంబై సువినిర్మితం

పై పరిభ్రమించుచున్న యంత్రచక్రంబు డాయుచున్నవాఁడు. ఇఁక నయ్యమృతంబు చుట్టునున్న యుగ్రభుజంగరాజుల గతి యేమయ్యెడినో? ప్రభువుల చిత్తము.

ఇం— ఔరౌర, యా చక్రంబె డాసెగా? ఇఁక నస్మత్కులిశ ధారం గాని వీని సంహారంబు గాదు.

-oo-

౫ రంగము—అమృతస్థానము.

[ఇంద్రుఁడు—ప్రవేశము. గరుడుఁడు అమృతకలశము నెత్తికొని నిష్క్రమింపఁబోవును.]

ఇం— రేరే లుంటాక, రే పాపీ, ఆ హరిపదంబు పట్టినంత నేమయ్యె ననుకొంటివి రా? కులగోత్ర సంహారకంబీ వజ్రప్రహారము, దీని రుచి దగిలినం గాని నీకయ్యమృతత్వంబు సిద్ధింపదు. (వజ్రము విసరును)

సుప— అహో, వజ్రరాజమ, నీ మహత్త్వంబె నెఱుంగనిది గాదు. నీ చేయు వేదన నన్నుం డాఁకనోపదు. కాని నీవు మహా మునిసంభవంబగుట, నా దేవేంద్రుని యాయుధంబవగుటను నిన్నవమానింపరాదు. కావున నాదీయైకపర్ణశకలచ్ఛేదంబు సేయుము. ఇదిగో నీ స్వామి కర్పింపుము. పోపొమ్ము.

ఇం— (స్వ) ఆహా, నన్ను వంచింప నెత్తివచ్చిన శాంబరీ పర్ణుండెవ్వఁడో యతిదివ్యుండీ ద్విజరూపుఁడు.

(సుపర్ణసహితముగ హరి యవతరించి)

హరి— ఇంద్రా, నేను నీ కాప్తుండనగుచుండ నా పదంబు పట్టిన యీ సుపర్ణుండు నీకనాప్తుండగు టెట్లు? ఈతఁడొక్కరుఁడయ్యమృతంబుచేఁజిక్కియు దీనిఁ బరతంత్రించుపోలె దాని నాస్వాదింపఁడు చూచితె. ఇట్టి యలౌల్యము, ధైర్యము, నా

దార్ఢ్యము మన దివ్యులకేని దుర్లభంబులు గావె? ఆహా! సంయమధుర్యుం డీ కుమారుఁడు. మన యీ స్వారాజ్యంబున కేని యర్హుఁడు. తనకై కామ్యంబులఁ గోరివచ్చిన వాఁడు గాఁడు. క్రూరుల చేఁజిక్కిన జనని దాస్యంబు వాప నుత్సహించి వచ్చె. ఆత్మయజ్ఞం బొనర్చె. ఇట్టి వాఁడు మన కాత్మబంధుండె గా?

నీ పతివత్సలుఁడవుఁ, గృపాళుఁడవు, 'యజ్ఞశేషం తథామృత' మ్మనిన ట్లాతని క య్యమృతంబె యిచ్చి పంపుము. అయాచితంబగుట వీనికది యమృతంబె యగుఁ గాని యదియాచించిన వారిక కభైక్ష్యంబు మృతంబె యగు

సత్సంగతి సాఫల్యదీప మందుము. నేఁ బోయి వచ్చెద.

ఇం.— కేశవ, ఈ యుదంతం బంతయు వింటి. నాకును గఁడు వేడ్క యయ్యెఁడు. ఇట్టి మహాత్ముం డితఁడు మనకు మిత్రుఁడు గాక శత్రు వగు టెట్లు? నా భాగ్యవశమున నీని స్నేహ మమరె. కార్య మూహింతుము. నీవు బోయి రమ్ము.

[హరియంతర్ధానము]

ఇం.— సుపర్ణా, నీ మహత్త్వం బేనెఱుఁగమి నింతయయ్యె. క్షమియింపుము. మన యీ సౌహార్దము జన్మాంతరంబుల కేని భావస్థిరంబై యుండుఁ గాక.

అయినఁ జూడుము. అజితుఁడవైన నీ వా హరిప్రసాదంబున నమృతుఁడవుఁ గూడ నైతివిగదా? ఇఁక నీ కమృత మిది యేల? నీ వంటి సత్పాత్రపరిగ్రహంబున నేము ధన్యుల మగుదుము గాక యన్యుల కీసిన వారు మా కసాధ్యులు గారే? కావున మమ్ముఁ గరుణించి నీ వొరులకియ్యమృతం బియ్యవలదు. నాకు నుగుడ నిమ్ము. నీ కిష్టావాప్తి యగు విధం బేగావించెద.

సుప—మహేంద్రా, నీ స్నేహంబుచే నేను కృతార్థుండ నైతి.

ఇప్పుడే నేను మదీయమాతృదాస్యనిరాసార్థం బురగుల కమృతంబు దెచ్చి యిత్తునని నొడివి వచ్చినవాఁడ. వలతేని నేనీ యమృతంబు గొనిపోయి వారల కిచ్చి యస్మజ్జననిదాస్యంబు వాపికొనిన నురగులీ యమృతం బుపయోగింపకుండ ముందఱ నీవు గొనిచేయుము. దాన నుభయార్థంబు లయ్యెడు.

ఇం—సుపర్ణా, నీ మంత్రంబునకు సంతసంబయ్యె. నీవు నాతో నెప్పుడు బద్ధసఖ్యుండవై యుండవలయు. నీ కిష్ట మెద్దేని సెలవిమ్ము.

సుప—మహేంద్రా, ఇష్టమున కేమి. దుష్టులు దుర్మతులై మా కహితము నొనర్చిన యీ కాద్రవేయులు నాకు సర్వథా వశులయ్యెడు. భవదభిరక్షితంబు లగు నీ భువనంబులం దంతట నీ కిరాతులు భ్రమింపుచుంట లోకహితార్థము నీ కెఱింగించి నీ యాజ్ఞం బడయవలసె.

ఇం—సుపర్ణా, లోకహితంబెకా నాకును సమ్మతంబు. అట్లె యయ్యెడు.

అమృతహరణము

పంచమాంకము

౧ రంగము కద్రూమందిరము

[ప్రవేశము సుముఖ, తక్షక, కాళియ, కర్కోటకులు.]

సుము—మన సుపర్ణుం డభిజిల్లగ్నంబున నమృతంబు దెచ్చి యిత్తునని చనియెఁగా?

కాళి—చనియెం గాని యసురరక్షోభిరక్షితంబై యున్న దానిం దెచ్చు టెంతవారికేని దుస్సాధ్యంబె యగు. అందు మనవాఁ డసహాయోగంబున నసహాయశూరుండై చనియె. వాని గ్రహబల మెట్టిదో యిప్పుడ దెలసెను.

తక్ష—సోదరులారా, మీ తర్కంబులతోఁ బనిలేదు. అల్లదె పూర్వోత్తరంబుం దిలకింపుఁడు. అంతర్వాహినులగు వియన్నదీపూరంబులో యన విద్యుల్లహరీప్రవాహంబులా వినువీథిం గప్పనొప్పారుచు నిజదోఃత్సాహియై మహారయంబున వెలుంగుచు వచ్చుచున్న వాఁ డాసుపర్ణుఁడు.

అమృతకలశంబె దెచ్చెడినో లేక యా మహేంద్రుం దన స్వర్ణపర్ణంబులఁ బెట్టికొని స్వారాజ్యంబె సాకల్యంబుగఁ గొని వచ్చెడినో ?

కర్కో—అట్లయ్యెనేని వానికి స్వారాజ్యంబువచ్చు మన కమృతంబు పోయెను. భళి, భళీ, ఏనాఁ డా దేవతలా రాక్షసులియ్యమృతముం దెచ్చిరోగాని నేఁ డది మనకు భుక్తంబయ్యె. అమ్మ తాళసంబు వ్రాసిన యా పాడుబ్రహ్మ మన కింకొక జిహ్వాయైన వ్రాయఁడయ్యెనే! కనుపారఁగ్రోలియుందుము.

కాళి—తమ్ముఁడా, ఏమి నీ తత్తరము? (తెరలో, ఓహో అదిగో!)

సుప—ఓహో, కాద్రవేయులారా! అమృతంబు దెచ్చితి. ఇఁక మాయమ్మ దాస్యంబు వాసె. సూర్యచంద్రతారాగణంబులు, పంచభూతంబులు, మీ హృదయంబె సాక్షి. వేవేగం జేసి స్నాతాలంకృతులై పరమశుచిత్వంబున రిందు పొందు. మీ పూజాగృహమండపంబునం జేరుఁడు.

కాళి—సోదరులారా, పోదము రండు.

కద్రు—కాళియ, నిదానించుము. కలశమును గన్నులారఁ జూచియె పోవుదము. రమ్ము

-----

౨ రంగము—పూజాగృహము.

[సుపర్ణుఁడు, కాళియుఁడు, కర్కోటకుఁడు.]

సుప—అన్నలారా, ఇదె యమృతకలశము. దీనిం గొని నా కనుజ్ఞ యిండు. స్నానపూతులై వచ్చితిరా?

కాళి—ఇదిగో పోవుచున్నాము. దాని నెచ్చటనైన శుచియైన ప్రదేశంబున నుంచుము.

కర్కో—ఎచ్చటనో గాదు. సర్వశుచియగుఁ గుశాస్తరణంబున నుంచుము. అదిగో కుశకలాపము.

సు—సాధుగ నున్నది. (కుశలం బఱచి కలశము నుంచును.)

కాళి—కాని, సుపర్ణా, నీవు కృతార్థుఁడవైన తెఱంగుఁ జెప్పవైతివే? ఆ మహేంద్రుండు నిన్నుఁ జూడగనే యమృతం బిచ్చి పొమ్మనెనా?

సుప—అన్నలారా, అతఁడు మహోదారుఁడు. అమృతం బిచ్చియే పొమ్మనెను. కాని వానికి ముందు సిద్ధుల సాధ్యుల, నాదిత్యుల, నాశ్వినేయుల, దుది నాదిక్పతులం గూడఁ గడచితి. తదను హరిప్రసాదంబున మహేంద్రుండె సులభుం డయ్యె. అమృ

తంబు సిద్ధించె. ఇప్పుడు మీచేతం బెట్టితి. మహాపుణ్యఫలంబు నా భుజియింపుఁడు. ఇదె మీకందఱకు వందనము.

కర్కో—సుపర్ణా, పురుషుండవన నీవ. నీ వంటివాని కీప్సితము లీడేర కుండు టెట్లు? నీ ధైర్యస్థైర్యంబులు లోకమునకుఁ జాట నీ యుద్యోగంబు పెట్టితిమి గాక యమృతం బీ వేళ లేకున్న నేమి? కావలెనన్న నీ కిచ్చిన మహేంద్రుండు మాకు మాత్ర మీయ కుండునా? ఇఁక మీ దాస్యంబు వాసె. మా యమ్మ యను మతి యయ్యె. బలవంతుండవై మనుము. స్వస్త్యస్తు.

---

3 రంగము: పూజాగృహము.

(సుపర్ణుఁడు దల్లిని భుజములమీఁదఁ బెట్టికొని పోవును.)

సుప— ఆహా, కాద్రవేయులారా, ముమ్మాటికి మా యమ్మ దాస్యంబు వాసె. మా యమ్మ ఋణంబు సెల్లె, ఇదె మా యయ్య యాశ్రమంబునకు బోవుచున్నవాఁడ. మీరలు సుఖం బుండుఁడు. (నిష్క్రమణము)

(మహేంద్రుఁడు ప్రవేశము)

మహే—దుష్టులు కాద్రవేయుల కీ యమృతంబె వశమైన లోకములు భరియించునా? "శాఠ్యం సదా దుర్జనే" యని నట్లు లోకసంగ్రహంబుఁ దలపెట్టిన నాకిప్పట్టున నిదియ పరమధర్మం బయ్యె. అవుఁగాక. క్షుద్రులీ పాపులపైఁ బ్రహ్మాస్త్రంబులా?

(తెరలో)

ఎవ్వఁడవురా, పూజాగృహంబు సొచ్చితి? (ఇంద్రుఁడు గల శముం జాచి యదృశ్యుఁడగును. నాగు లందఱు పరువులిడుచు వత్తురు.)

రే శఠాధమ, రే ధూర్త, రే పాపీ, రే పక్ష్యత్రోహార, రే తస్కర పిశాచ, నిలునిలు మో రోరీ నిలునిలుము. మా భుక్తశేషంబు నీ కయ్యెడు.

తక్ష—(ప్రవేశించి) ఎవ్వఁడు గానరాఁడే?

కాళి—అమృతభాండం బపహరింప వచ్చిన ముచ్చెవ్వఁడో వీఁడు మన పంచనే డాఁగియుండె.

పద్మ—రక్షకుల నైనఁ బెట్టమైతిమే?

శ్రద్ధు—అయ్యో, తండ్రులార, ఆ యమృతం బాహరించిన యా మా యానుపర్ణుండె దాని నపహరింప లేదు గద?

కాళి—వాఁ డప్పటి కప్పుడె దల్లిం గొనిపోయె.

కర్కో—దాని కేమి? మాయమ్మ యూహాయె సరిగనున్నది. లేకున్న వాని కంత రభస మదేల? కాళియు, నే నప్పుడె నిన్ను వారించితిం గదా? వాఁ డాకసమునుండియే యఱచుటఁ జూడ నా మనంబున సంశయంబు వొడమె. అందులకె నిన్నాపి ప్రత్యక్షము చూచి పోయితిని.

కద్రు—ఆకసమునుండియే యఱచెనా? ఓరోర, మన కీ యుత్పాతంబులు దెచ్చి వెట్టుటకీ మాయపక్షికిఁ దోడగు ధూర్తుం డచ్చట నెవ్వఁడో గద! వీని దుర్మంత్రంబు లన్నియు నాకసమునుండియే దిగుచున్న వే? ఆహా, యీపాపి నేనరకమునం ద్రోయుదురోయి తండ్రి.

కర్కో—అహో, ఏఁడీ, యా సువర్ణహాతకుం డేఁడీ? ఎటువోయె? ఏదిక్కుం జేనె? వెదకుఁడు, పట్టుఁడు; బంధింపుఁడు. ఆ గభీర పారావారంబు గహ్వరంబులం దూఱనీ, తుంగోత్తుంగహిమశైల కందరంబులం డాఁగనీ, కాదు, కాదు, మరల నా తల్లి మాయ గర్భంబె జొఱనీ, వాని నికటరాళదంష్ట్రావిషయోగంబున వెడలఁ గ్రక్కించి, వాని చతురగ్రంబుల నేకాగ్రంబుగ నీ

పిడికిటంబట్టి, వాని తుండంబుఖండించి, వాని పత్త్రంబుల నుత్తరించి, వాని శకలంబులం బెకలించి వాని ప్రాణవాయువులతోఁ గూడ నా యాదర్యంబగు నమృతంబుంగొని గుటగుట ద్రాగి క్రేవ్వుకున్న నిదె మాకుల మాకులంబై కన్నులు గానక, వీనులువినక, కరపాదంబుల గతిచెడి, పొట్టలపైఁ బ్రాకుచు, మాకన్నబిడ్డల మేమ గసకస నమలుచు, మంటిందిని గాలింద్రావి, పక్షపక్షంబునం బ్రాయశ్చిత్తంబున మా పాపదేహంబుల దిగవాడుచు, మాకులం బకులంబగుదనుక మాకు వేఱొండురూపంబు లభ్యంబగుదనుక ఘోరతాపనలుం బోలె మానముద్రం జిక్కి భూగర్భంబెగృహంబుగాఁ గాఱుచీకటులం దిరుగాడుచుండుముగాక.

(ఆకసమున దేవతలు తథాస్తందురు.)

[శేషుఁడు-ప్రవేశము.]

షు—శాంతం పాపం. ఆహా! సోదర, ఏమి యీ దుస్సాహసము? తల్లి శాపముం దప్పించుకొనిపోవుదమనియాఁ నీ విప్పుడీ ఘోరశాపంబుల మఱలఁ బైఁదోయుట? ఇంతరౌద్రంబునకు గతంబేమి?

శి—ఆ సుపర్ణుండు దెచ్చియిచ్చిన యమృతము దృశ్యాదృశ్యంబైనది. దాని నెవ్వఁడో మాయాపురుషుం డొక్కఁడు హరించె.

షు—హరించె! అమృతంబు హరించె! ఆహా హా, నేఁ డెంతటి వంచన యయ్యె?

ఆ సుపర్ణుండు దన సమయంబుఁ జెల్లించుకొని పోయెం గాఁబోలు? అవుఁగాక. మన దుర్దైవంబె మనయండ నుండెఁగా! ఆహా, ఆదినుండియు మన చరితం బిట్టిద!

చేఁజిక్కిన యమృతంబె హ్రుతంబయ్యెఁగా! హా, హతవిధీ! మా పాపములకుం దగిన పరిణామంబనియా? నాటిననాఁడు

గోటి కెనయై, కోయవచ్చినఁ గొండయయ్యె. కోపము లే ముంబోలు, తాపము బ్రహ్మహత్యం బోలు నంద్రు. మాకో మా బ్రహ్మహత్యకుఁ గాకున్నఁ దదతిరిక్తంబగు నాత్మహత్య హేతువయ్యె. కార్యకారణరూపంబగుఁ గర్మసూత్రంబిదిగదా సులభంబుగఁ దెలసె. భవతునామ. భావ్యమేవ భవతి. 'అవ శ్యమనుభోక్తవ్య' మ్మని యనుభవింతుముగాక.

తమ్ములారా, వగవకుఁడు. ముందు కార్యంబేమి?

శో—ఆ పొద్దటు గ్రుంకువంతలో నాఖ్రతిన సాధింతు. అది దప్పిన నాశాఖంబమోఘంబె యగు. నాతంద్రితపంబె యూన. ఇప్పుడిఁక వగచినఁ గార్యము గాదు. అమృతం బీవేళఁ బోయినఁబోనిం డు. అదిగో! సిక్తంబైన యా కుశాస్తరణంబున నమృతచ్ఛాయ లిఁకను మృగమరీచికలం బోలి మెఱయుచున్నవి. దానంబడి నాలుకలైనఁ దడుపుకొందము. మన యమృతత్వంబున కదియు చాలు—(డాసి) అహాహా, చాలు, చాలు. ఇఁక నేశాపంబులు మనల నంటఁజాలవు. రండు, రండు, విలంబనం బయ్యెడు. (అంద ఱు పోయి దానంబడి జిహ్వలు చీలి పోవ రక్తసిక్తముఖంబుల తో నేడ్చుచు గోల పెట్టుదురు.)

— భరతవాక్యము —

స్వస్తిప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయ్యేన మార్గేణమహీం మహీశాః
గోబ్రాహ్మణేభ్య శ్శుభమస్తు నిత్యం
లోకాస్సమస్తా స్సుఖినోభవంతు॥

సంపూర్ణము.

తప్పొప్పుల పట్టిక

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
	౯	ముదుల	ముద్దుల
	౨౩	క్షీరము	క్షీరము
	౧౦	గష్టమునేమెూ?	గష్టమగునేమెూ?
	౧౫	ప్రాకృతదై	ప్రాకృతపై
	౨౪	మణియందు	మతియందు
	౧౦	నొక వేళ	కొక వేళ
	౫	మింగ	మ్రింగ
	౧౩	భేద	ఖేద
	౧౧	వాక్మకలంబుల	వాక్యకలంబుల
	౧౭	తల్లి	తల్లీ
	౧౮	విప్రాశిరాదములు	విప్రాశీర్వాదములు
	౨౨	నికేట	నీకేల
	౭	బడును	పడును
౧	౬	నేనుని	నేమని
౯	౨౧	వతుల	వతుల
౭	౧౨	డబరముల	డంబరముల
౧	౧౬	మహాత్వ్యం	మహాత్వ్యం
౧౧	౨౧	పరిగ్రిహాబున	పరిగ్రిహాంబున
౧౩	౨౦	... ఓ హెూ	(... ఓ హెూ)
౧౮	౧౨	మహిం	మహీం